నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం | జూన్ 1 2024 | www.navatelangana.com

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను మహిళ కాంగ్రెస్ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గనికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైదరాబాదులో మంత్రి కొండ సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన సుల్తాన్ సమ్మక్కను వరంగల్ సిటీ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా, పల్లకొండ రాజమణిని వరంగల్ సిటీ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మంత్రి సురేఖ నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా మహిళలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కాగా తమపై నమ్మకంతో పదవి విప్పగించిన మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, రాష్ట్ర నాయకులు నల్గొండ రమేష్, గోపాల నవీన్ రాజ్ మహిళా కాంగ్రెస్ వరంగల్ సిటీ అధ్యక్షురాలు నారగోని స్వప్న గౌడ్, 19వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి రాజేష్, సీనియర్ నాయకులు కూచన రవీందర్, గిరిగిరి పుష్ప, తదితరులకు సమ్మక్క, రాజమణి కతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్యే నాగరాజుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై స్వేరోస్ నాయకుల అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, ఒళ్లు,నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష కుమార్ హెచ్చ రించారు. వర్ధన్నపేట పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేఆర్ నాగరాజుని విమర్శించే స్థాయి స్వేరోస్ నాయకులకు లేదన్నారు. స్వేరోస్ పేరుతో రాజకీయాలు చేయడం కాకుండా, బహుజన నినాదంతో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బహుజనులను మోసం చేసి,బహుజనుల ఆత్మ గౌరవాన్ని దొరల దగ్గర తాకట్టు పెట్టారని ఆరోపించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,బెజ్జం పాపారావు, ఐత యాకాంతం,సిలువేరు శ్రీధర్ యాదవ్,ఐత సుధాకర్,మహ్మద్ సోహెల్,కొండేటి సుధాకర్, రామగిరి వంశీ పాల్గొన్నారు.



ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో..

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వర్ధన్నపేట డివిజన్ ఎన్ఎస్‌యుఐ యాధ్యక్షుడు రాకేష్ యాదవ్ అన్నారు. పట్టణం లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజు మచ్చలేని నాయకుడని, ఆయన విధి నిర్వహణలో మచ్చ లేకుండా కాకి చొక్కా ధరించిన దగ్గర నుంచి ఎస్సై స్థాయి నుండి పోలీస్ డిపార్ట్మెంట్‌లో అందరి మన్ననలను పొందిన నాయకుడని అన్నారు.స్వేరో పేరు చెప్పి చిల్లర రాజకీయాలు చేస్తూ ఎమ్మెల్యే నాగరాజు మీద బురద జల్లే ప్రయత్నం చేస్తే యూత్ కాంగ్రెస్ దమ్ము చూపిస్తామని హెచ్చరిస్తున్నమన్నారు. కార్యక్రంలో ప్రశాంత్, బర్ల రవి, కార్తీక్, లింగరాజు, నగేష్, సురేష్, రాజు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆధ్వర్యంలో మహాన్నదానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి సహిత అభయాంజనేయ స్వామి దేవాల యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఛాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఛాంబర్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాన్నప్రసాద కార్య క్రమానికి చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, హనుమాన్ మాలాదారులు, వ్యాపారులు, మార్కెట్ సిబ్బంది, గుమస్తా, హమాలి, కార్మిక సోదరులు, తదితరులు దాదాపు 8,000 మంది పాల్గొని విజయవంతం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ ప్రధాన కార్యదర్శి మాడూరి వేద ప్రకాష్, వివిధ సెక్షన్ల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని విజయవంతం చేసినట్లు తెలిపారు.



ఊర చెరువును రక్షించాలి

తహసీల్దార్‌కు మత్స్య పారిశ్రామిక సంఘం వినతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామంలో వ్యవసాయ అవసరాలకు సాగునీరు అందించే అక్కలుచెడ ఊర చెరువును కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ మగ్దంపురం మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులు శుక్రవారం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.గ్రామంలో కొంత మంది ఊర చెరువును కొన్నేళ్లుగా కబ్జా చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలా జరిగితే రానున్న రోజుల్లో చెరువులు అంతరించిపోయి గ్రామంలో తీవ్ర నీటి కొరత ఏర్పడి, మత్స్య కార్మికుల చేపల వత్తి దెబ్బతిని కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కబ్జాకు గురవుతున్న చెరువు శిఖం సర్వే నెంబర్ 245లో 45.25 ఎకరా విస్తీర్ణంలో విస్తరించి ఉన్న చెరువు 20ఎకరాలు కూడా లేదన్నారు. ఈ చెరువు కింద 150ఎకరాల పంటలకు సాగునీరు అందుతుందన్నారు. తహసిల్దార్ స్పందించి తక్షణమే చెరువును సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.



ఆర్డ్ ఫోర్సెస్ అకాడమీలోని

డిగ్రీ కోర్సుల్లో దరఖాస్తుల గడువు పెంపు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్‌నగర్‌లో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న సైనిక్ స్కూల్/ అకాడమిలో 2024-25 సంవత్సరానికి డిగ్రీ మొదటిసంవత్సరంలో బీఏ(హెచ్‌ఈపీ) బీఎస్సీ (ఎంపీసీ) గ్రూప్‌ల్లో ప్రతి గ్రూప్‌లో 40 సీట్ల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని అకాడమి ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస స్వామి, డైరక్టర్ కల్నల్, ఎడ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్స్ శేరి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, మొదటి నుండి సిడిఎస్‌లతో పాటు వివిధ సాయుధ దళాల ఉద్యోగాలకు కళాశాలలో శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు.గతంలో విడుదల చేసిన ప్రకటనలో చివరి తేదీ మే 30తారీఖు ఉండగా దరఖాస్తుల గడువు తేదీని పొడగిస్తూ జూన్ 15వ తారీకు వరకు అవకాశం ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

హైస్కూల్‌కు సీసీ కెమెరాల బహూకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థి, బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తున్న దామెర పవన్ కుమార్ 3 కెమెరాలు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయించారు. 5కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నూతనంగా నిర్మించిన పాఠశాలలో విలువైన కంప్యూటర్లు, జిమ్ పరికరాలు ఉన్నాయి. వాటిభద్రత కోసం సీసీ కెమెరాలు పని చేస్తాయని, కెమెరాలు ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు కతజ్ఞతలు తెలిపారు.



ఉమ్మడి వరంగల్‌లో బ్లాక్ మార్కెటింగ్ !

అధిక ధరలకు పత్తి విత్తనాల విక్రయాలు

ప్యాకెట్‌పై ధర రూ.11పెంపు

రైతులపై రూ.1.43కోట్ల భారం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వానాకాలంలో సుమారు 6.50 లక్షల ఎకరాల నుండి 7లక్షల ఎకరాల మేరకు పత్తిని సాగు చేసే అవకాశాలున్నట్లు వ్యవసాయ శాఖాధికారులు చెబుతున్నారు. అయితే 13నుండి 13.50లక్షల విత్తన పాకెట్లు ఉమ్మడి జిల్లా రైతులకు అవసరం. వర్షాలు కురిస్తే విత్తనాలను కొనుగోలు చేసి విత్తడానికి రంగం సిద్ధం చేసుకొని ఎదురు చూస్తున్నారు. నైరుతి రుతుపవనాలు త్వరితగతిన రానున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఇప్పటికే దుక్కులు సిద్ధం చేసుకున్నారు. మార్కెట్‌లో వివిధ రకాల బీటీ2 పత్తి విత్తనాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం వరంగల్ మార్కెట్‌లో 5లక్షల87వేల పత్తి విత్తన పాకెట్లు సిద్ధంగా వున్నాయి.

పలు రకాల పత్తి విత్తనాలు అధిక దిగుబడులని స్తాయని రైతులు అపోహలు పడుతుండడంతో వ్యాపారులు దీన్ని అవకాశంగా తీసుకొని పలు రకాల విత్తనాలను బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న పరిస్థితి వుంది. కొన్ని కంపెనీలకు చెందిన విత్తనాలను బ్లాక్ దందా చేస్తూ వ్యాపారులు ప్యాకెట్‌పై రూ.1,500 నుండి రూ.2000 ధరకు విక్రయిస్తున్నారు. దీనిపై వ్యవసాయాధికారుల పర్యవేక్షణ కరువైంది. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా షాపులపై దాడులు చేస్తున్నా బ్లాక్ మార్కెట్‌ను అరి కట్టడంలో విఫలమవుతున్నారు. ఇదిలావుంటే బీటీ 2 పత్తి విత్తనాల ధరను ప్యాకెట్‌పై రూ.11పెంచారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులపై సుమారుగా రూ.1.43 కోట్ల భారం పడుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు పత్తి విత్తన రకాలను వ్యాపారులు బ్లాక్ చేసి ఒక్కో ప్యాకెట్‌కు రూ.1,500 నుండి రూ.2వేల మేరకు విక్రయించి రైతులను దోపిడీ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రతియేటా 6.50 నుండి 7లక్షల ఎకరాల మేరకు పత్తి పండిస్తున్నారు. ఒక్కో ఎకరాకు రెండు ప్యాకెట్ల పత్తి విత్తనాలు అవసరమవుతాయి. దీంతో సుమారు 13లక్షల నుండి 13.50లక్షల విత్తన ప్యాకెట్లు అవసరమవుతాయి. ప్రస్తుతం వరంగల్ మార్కెట్‌లో 5లక్షల87వేల పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో వున్నాయి.

బ్లాక్ దందా..

రైతులు పలు రకాల పత్తి విత్తనాలపై క్రేజ్ పెంచుకున్నారు. ఇందులో భాగంగా గతంలో రాశి సీడ్స్ రకాలను రైతులు అధికంగా పండించేవారు. తాజాగా రైతులు 'సాంకేత్' అనే బీటీ2 పత్తి రకంపై మోజు పెంచుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పత్తి విత్తనాలు సుమారు 30నుండి 40వేల విత్తన ప్యాకెట్లు వచ్చి వుంటాయని భావిస్తున్నారు. ప్రస్తుతం వరంగల్ మార్కెట్‌లో కేవలం ఈ రకం పత్తి విత్తనాలు 3,500 మాత్రమే వున్నాయి. ఈ పత్తి రకం పెద్దగా దిగుబడినిచ్చేది కాదని అధికారులు చెబుతున్నా రైతులు మాత్రం ఆ రకం సాగుకే మొగ్గు చూపుతుండడం గమనార్హం. రైతుల్లో వున్న అపోహలను ఆసరాగా చేసుకున్న జిల్లాలోని పలు ప్రాంతాల్లో డీలర్లు ఆ విత్తనాలను బ్లాక్‌లో ధర గణనీయంగా పెంచి విక్రయిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.

రూ.11 పెంపు.. రూ.1.43 కోట్ల భారం

బీటీ 2 పత్తి విత్తనాలకు సంబంధించి ఒక్కో ప్యాకెట్‌పై రూ.11 ధరను పెంచారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులపై రూ.1 కోటీ 43లక్షల భారం పడుతుంది. బీటీ2 పత్తి విత్తన ప్యాకెట్ (450 గ్రాములు) ధర రూ.853 వుండగా, తాజాగా ఈ ధరను రూ.864లకు పెంచారు. విత్తన డీలర్లు ఒక్కో ప్యాకెట్‌ను ఎమ్మార్పీ ధర రూ.864లకు విక్రయించాల్సి వుంది. ఎమ్మార్పీ ధరకు భిన్నంగా వ్యాపారులు ఇష్టమొచ్చిన విధంగా విక్రయిస్తున్నారు.





గణనీయంగా పెరుగనున్న పత్తి సాగు

హన్మకొండ జిల్లాలో ఈ వానాకాలంలో ఇప్పటికే 2.50 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు వచ్చాయి. ఇందులో 1 లక్షా 18 వేల 790 విత్తన ప్యాకెట్లు అమ్ముడుపోయాయి. వరంగల్ జిల్లాలో 1 లక్షా 28 వేల ఎకరాలలో పత్తి సాగు చేయనున్నారని అంచనా వేస్తున్నారు. ఇందుకుగాను సుమారు 3 లక్షల 60 వేల విత్తన ప్యాకెట్లు అవసరమవుతాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు.

అవగాహన కల్పించడంలో వైఫల్యం

నకిలీ, కల్తీ విత్తనాలను అరికట్టడంలో, రైతులు సరైన విత్తనాలను కొనుగోలు చేయించడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. మార్కెట్‌లో నకిలీ, కల్తీ విత్తనాలను ఎలా గుర్తించాలి ? ఎవరి వద్ద విత్తనాలను కొనుగోలు చేస్తే ఉపయోగమనే విషయం రైతులకు చేరవేయడంలో అధికారులు విఫలమవుతున్నారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించడంలో కూడా అధికారులు వైఫల్యం చెందుతున్నారు. క్షేత్రస్థాయిలో గ్రామస్థాయిలో వీటిపై రైతులకు అవగాహన పెంపొందించడానికి కళా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే ఎక్కువ ప్రయోజనం వుంటుందని పలువురు అభ్యుదయ రైతులు భావిస్తున్నారు. ఈ దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

ప్రజా ఉద్యమంతోనే పేదల రాజ్యం సాధ్యం

నవతెలంగాణ-నర్సంపేట

బలమైన విప్లవ ప్రజా ఉద్యమ నిర్మాణంతోనే పేదల రాజ్యం సాధ్యమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని నర్సంపేట, మహేశ్వరం గ్రామంలోని అమరవీరుల ప్రాంగణంలో నిర్వహించిన సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ముగిసాయి. జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అధ్యక్షతన నిర్వహించిన విప్లవ రాజకీయ శిక్షణ తరగతుల్లో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్, గడ్డం సదానందం, పాయం చిన్న చంద్రన్నలు ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. గడిచిన 50యేండ్లగా పేదల రాజ్య స్థాపన కోసం అనేక రకాల పోరాటాలు సాగుతునే ఉన్నాయన్నారు. గాంధీల రాజ్యం గడిచి, గాడ్సేల రాజ్యాలు వచ్చాయని. కానీ కమ్యూనిస్ట్ పార్టీలు ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ రాజ్యాధికారం సాధించేందుకు ఇంకా పేదల రాజ్యం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశంలో పేదల రాజ్యం కోసం విప్లవ కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో గత 50ఏళ్లగా అడవిబాట పట్టిన ఉద్యమాలు, పోరాటలను కూడా చూసామన్నారు. గత అనుభవాలను సమీక్షించుకొని విప్లవ శక్తులు విడివిడిగా ఉంటే ప్రయోజనం లేదని, దేశవ్యాప్తంగా ఉన్న విప్లవకారులందరిని ఐక్యంచేయాలనే సంకల్పంతో ఈ యేడాది మార్చి మొదటి వారంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా, సీపీఐ (ఎంఎల్) రెవల్యూ షనరీ ఇనిషియేటివ్, పీసీసీ సీపీఐ (ఎంఎల్) మూడు విప్లవ పార్టీలు ఒకటై ఖమ్మంలో వేలాది మందితో బారీ సభను నిర్వహించి సీపీఐ(యం.యల్) మాస్ లైన్ అఖిల భారత విప్లవ పార్టీగా ఏర్పడ్డామని తెలుపుతూ పార్టీ పంథా, కార్యక్రమం, నిబంధనావళిలను వివరించారు. దేశంలో కంపెనీలు తయారు చేసిన వస్తువులకు వారే ధర నిర్ణయించుకుటారు. కానీ దేశానికి తిండిపెట్టే రైతాంగం మాత్రం తాము పండించిన పంటలకు ధర నిర్ణయించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గిట్టుబాటు ధర రాకా అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పాలకులు పేదరిక నిర్మూలనకు, శాశ్వత ఉపాధి కల్పనకు బదులు పల్లెల్లో ఉపాధిహామీ పథకాన్ని తెచ్చారని దాన్నికూడా సరిగా నిర్వహించక పోవటంతో పేదల పరిస్థితీ దయనీయంగా మారిందన్నారు. పట్టణాల్లో వివిధ రంగాల్లో పని చేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందదన్నారు. వేతనాలు పెంపుకు, వ్యవసాయ కూలీల రేట్ల పెరుగుదలకు పోరాటాలు అవసరమన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 60 మంది ప్రతి నిధులు, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు, మైదం పాణి, అర్షం అశోక్, ఏ.శ్రీనివాస్, స్వామి, కొత్తపల్లి శివ, నర్సంపేట డివిజన్ సహాయ కార్య దర్శి అడ్డూరి రాజు, ధార లింగయ్య, మల్లేష్, మదు సూదన్ రెడ్డి, చొప్పరి పైడి,కొమురయ్య మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కౌంటింగ్ సరళిపై సిబ్బందికి అవగాహన అవసరం

ఏఆర్‌ఓ, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బందితో సమావేశం

నవతెలంగాణ-వరంగల్

కౌంటింగ్ సరళిపై సిబ్బందికి అవగాహన అవ సరం అని ఏఆర్ఓ, బల్ది యా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్ర వారం బల్దియా ప్రధా న కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో కౌంటింగ్ విధానంపై కంప్యూటర్ ఆపరేటర్‌లు సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కౌంటింగ్ సమర్ధవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్, పరిధి, వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సరళి గురించి ఎన్ కొర్ టీం టాబ్యులేషన్‌తో పాటు స్ట్రాంగ్ రూమ్ నుండి ఈవీఎంలను టేబుళ్ల వారీగా 14 టేబుళ్లపైకి ఏ విధంగా చేరుకోవాలి అనే అంశాలను గురించి కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, ఒకవేళ తీసుకువస్తే మొబైల్ ఫోన్లను కౌంటింగ్ కేంద్రం బయట ఉన్న మొబైల్ స్టోరేజ్ కేంద్రంలో భద్రపరచుకుంటు కౌంటింగ్ రహస్యతను కాపాడాలన్నారు. కౌంటింగ్ విధానంలో నిబంధనలు ఉల్లంగించినట్లయితే సెక్షన్-128 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు ఇక్బాల్ నాగేశ్వరరావు ఎన్నికల డిటి సుభాన్, మాస్టర్ ట్రైనీలు సందీప్ కుమార్, నాగరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



జిల్లాలో విత్తనాల కొరత లేదు

వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

విత్తన దుకాణాలను తనిఖీ

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కలెక్టర్, సీపీ

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో విత్తనాల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలె క్టర్ పి. ప్రావీణ్య అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలో విత్తనాల లభ్యత, వానాకాలం సాగుపై విలే కరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం గతేడాది కంటే ముందుగానే ఈసారి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించనున్నాయని తెలిపారు. దీంతో రైతులు సాగుకు సమాయత్తం అవతుండుగా విత్తనాలను సమృద్ధిగా సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. జిల్లాలో ఈఏడాది ఖరీఫ్ లక్షా5వేల ఎకరాల్లో వరి, 1లక్షా28వేల ఎకరాల్లో పత్తి, 30వేల ఎకరాల్లో మొక్క జొన్న, 15 వేల ఎకరాలలో మిరపపంట సాగు చేసే అవకాశం ఉందని వ్యవ సాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనాల ప్రకారం జిల్లాలో విత్తనాల కొరత లేదని, ఎవరైనా కావాలని కత్రిమ విత్తనాల కొరత సష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నకిలీ విత్తనాల విక్రయాలపై పటిష్టమైన నిఘా పెట్టామని అన్నారు. ఇప్పటికే 2 కేసు లు నమోదు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా జిల్లా లోని క్లస్టర్లలో రైతు వేదికలలో విత్తనాలు కొను గోళు, అధిక దిగుబడులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రైతు వేదికలలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన, నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తే కలిగి నష్టాలపై వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ : కలెక్టర్, సీపీ

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యలు హెచ్చ రించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ పి ప్రావిణ్య పోలీస్ కమిషనర్ ఝా తో కలిసి జిల్లాలోని విత్తన డీలర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు రాబోయే వానాకాలం సీజన్ కు సం బంధించి రైతాంగానికి నాణ్యతతో కూడిన విత్తనాలు అమ్మాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా నకిలీ విత్తనాల బారిన పడకుండా డీలర్లు సహక రించాలన్నారు. అమ్మకాలకు సంబంధించిన బిల్లు లు ఇవ్వాలని ఎంఆర్‌పి రేటు కంటే ఎక్కువ అమ్మకూడదని, లేబుల్ లేకుండా అమ్మ కూడానని సూచించారు. అనుమతి లేని విత్తనాలు, విత్తనాలు మార్కెట్ లోనికి రాకుండా నివారించేందుకు వ్యవసాయ, పోలీస్, రెవిన్యూ శాఖ అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్సు బందాలను ఏర్పాటు చేశామన్నారు. కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లా డుతూ డీలర్లు అందరూ వ్యవసాయ, పోలీస్ శాఖ లకు సహకరించాలని, రైతులకు మేలు చేయాలన్నారు. ముఖ్యంగా చట్టం గురించి అందరూ తెలు సుకోవాలని, విత్తనాలు అక్రమంగా నిల్వ చేసిన, రవాణా చేసిన, లూజుగా అమ్మిన జరిమానా తో పాటు శిక్షకు కూడా గురికావాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే ఇద్దరిపై కేసులు నమోదు చేశామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి లు అబ్దుల్ బారి, రవీందర్, ఏసీపీ లు తిరు పతి, కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాల్, ఏడిఏ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

విత్తన దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్

వరంగల్ నగరంలోని దేవి సీడ్స్, గణపతి, పున్నమి, సీతారామ తదితర విత్తన విక్రయ దుకాణాలను వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ షాపుల్లో కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన రిజిస్టర్‌ను, విత్తనాల ప్యాకెట్లను, నిల్వ స్టాకును పరిశీలించారు. స్టాకు వివరాలు పెట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మకూడదని మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న విత్తనాలను బ్లాక్ చేసి అధిక ధరకు విక్రయించొద్దని సూచించారు.రైతులు కొనుగోలు చేసిన విత్తనాల రశీదును భద్రపరచాలని కలెక్టర్ పేర్కొ న్నారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాల్, ఎడిఏ సురేష్, ఏఓలు విజ్ఞాన్, సారంగం స్థానిక తహశీల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.

పర్వతగిరి : రైతులందరూ విత్తనాల కొనుగోలులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉండటం వల్ల రైతులు కూడా మోసపోకుండా మంచి విత్తనాలను కొనుగోలు చేసి మంచి పంటను పొందాలని కోరారు.

పర్వతగిరి(వర్ధన్నపేట)లో...

రైతులకు విత్తన షాపుల నిర్వాహకులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. వర్ధన్నపేట పట్టణంలో శుక్రవారం పోలీస్ సిబ్బంది, వర్ధన్నపేట వ్యవసాయ అధికారులతో కలిసి మండలంలోని అన్ని ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సాగరిక, విస్తరణ అధికారి సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : రైతులకు అందుబాటులో ఉన్న విత్తన, ఎరువుల కొరతను వ్యాపారులు సష్టిస్తే వ్యాపారులపై చర్యలు తప్పవని నెక్కొండ సిఐ చంద్రమోహన్ సూచించారు. నెక్కొండలోని విత్తన, ఎరువుల దుకాణాలను ఎస్సై మ హేందర్, వ్యవసాయ విస్తరణ అధికారి రంజిత్‌తో కలిసి దుకాణాల్లోని విత్తన, ఎరువుల నిల్వలు, విక్రయాల రిజిస్టర్లను శుక్రవారం తనిఖీ చేసి వ్యాపారులకు పలు సూచనలు చేశారు.

వార్డ్ ఆఫీసర్లకు డివిజన్ల కేటాయింపు

నవతెలంగాణ కథనం ఎఫెక్ట్

నవతెలంగాణ-వరంగల్

వార్డ్ ఆఫీసర్ల పాలనకు జాప్యం ఎందుకో అనే కథనం ఇటీవల నవ తెలం గాణ పత్రికలో వెలు వడిన విషయం విధితమే. ఈ కథనానికి మున్సి పల్ కార్పొరేషన్ సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే స్పందించి ఎట్టకేలకు 34మంది ప్రభుత్వ బిల్ కలెక్టర్లు, 32మంది వీఆర్ఏలకు డివిజన్లను కేటాయించారు.

విత్తన కంపెనీల్లో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మండలం ఎనుమాలలో విజిలెన్స్, వ్యవసాయశాఖ సంయుక్తంగా శుక్రవారం ఎనుమాములలో గల త్రి మూర్తి ఇండస్ట్రీస్, అను ప్రాసింగ్ ప్లాం ట్‌లో సోదాలు నిర్వహించారు. ప్రాసింగ్ ప్లాంట్ రికార్డులను పరిశీలించారు. 4 మిర్చి విత్తన నమూ నాలు, 2 వరి విత్తన నమూనాల సేకరించి రాజేంద్ర నగర్‌కు సీడ్ టెస్టింగ్ కు పంపించారు. తనీఖీలలో విజిలెన్స్ సీఐలు రాకెష్, అనిల్, విజిలెన్స్ ఎఓ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఎఓ విజ్ఞాన్ పాల్గొనారు.

బాలిక అదశ్యం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని తోపనగడ్డ గ్రామానికి చెందిన ఓ బాలిక అదశ్య మైనట్లు ఎస్సై గూడ అరుణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఇదే తండకు చెందిన పాను గంటి రజిత అనే బాలిక ఇంటి వద్దనే ఉంటూ తల్లిదండ్రులకు పనులలో సాయం చేస్తుంది. ఈ క్రమంలో ఈ నెల 28న ఉదయం 5గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో వెతికినా బాలిక ఆచూకీ తెలియలేదు. బాలిక సోదరుడు నరసింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శనివారం | జూన్ 01, 2024 | www.navatelangana.com

పండ్లతోటల పెంపకంతో ఆర్థికాభివృద్ధి : ఎంపీడీవో గుండె బాబు



నవతెలంగాణ-కమలాపూర్

చిన్న, సన్నకారు రైతులు పండ్ల తోటల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని బీంపెల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల రైతులకు ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్లతోటల ద్వారా రైతు లు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునన్నారు. సన్న చిన్నకారు రైతులు వారి భూముల్లో ఉపాధిహామీ పథకం కింద మామిడి, దానిమ్మ, బత్తాయి, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ మొదలైన పండ్ల తోటలు పెంచుకోవచ్చునని, వీటితోపాటు ఉపాధి హామీ పథకం లో మునగ తోటల పెంపకం, యూకలిప్టస్, టేకు పొలముగట్లపై కొబ్బరి మొక్కల పెంపకం కూడా చేసుకోవచ్చు అని తెలిపారు. విద్యుత్తు, నీటి సౌకర్యం ఉన్న సన్న, చిన్న కారు రైతులు మీ వ్యక్తిగత దరఖాస్తుకు సన్న, చిన్న కారు ధృవీకరణ పత్రము, ఉపాధి హామీ కార్డు, పట్టాపాస్ బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రతులు జతపరిచి గ్రామంలో గల గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా, క్షేత్ర సహాయకులకు లేదా మండల కార్యాలయంలో సాంకేతిక సహాయకులకు అందజేయవచ్చని తెలిపారు. పండ్ల తోటల పెంపకం చేసుకున్న రైతులకు ఉపాధిహామీ పథకం నుండి మూడు సంవత్సరాల పాటు మెయింటెనెన్స్ చెల్లింపులతో పాటు, ఉపాధి హామీ కూలీల ద్వారా గుంతలు తవ్వించి, మొక్కలు నాటించడం , అంతర పంటలు వేసుకోవచ్చును అని అన్నారు.

ఆసక్తి గల రైతులందరూ కూడా త్వరగా తమ దరఖాస్తులను గ్రామపంచాయతీలలో, మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించవచ్చని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో సోషల్ మీడియా పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ కార్తీక్ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వెంకటరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, కిసాన్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పింగిళి వెంకట్రాంనర్సింహారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను మంత్రిదృష్టికి తీసుకువెళ్ళగా పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నర్సింహులపల్లిలో నేత్ర వైద్యశిబిరం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నర్సింహులపల్లిలో శుక్రవారం మారి ప్రజ్వల్ ఎఫ్‌పిసిఎల్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్స్‌క్లబ్ ఆప్తాల్మిక్ డాక్టర్ గుంటోజు వెంకన్న, ఆప్తాల్మిక్ జి.రాజేష్‌లు 83 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు మందగించిన 18 మందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ప్రజ్వల్ కంపెనీ ప్రతినిధులు పన్నాటి రాంబాబు, కుక్కల కల్పన, ధనలక్ష్మి, రైతులు లడే సాంబయ్య, రాజయ్య, సునీత, వీరమని ప్రతాప్, రాజిరెడ్డి, నారాయణరెడ్డి , సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి నృత్య పోటీలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జూన్ 8,9 తేదీల్లో హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో మెగా కమల ఏరోబిక్స్, క్రాంతి క్రియేషన్స్‌ల ఆధ్వర్యంలో జాతీయస్థాయి నృత్య పోటీలు నిర్వహిస్తున్నామని ఆర్గనైజర్ క్రాంతికుమార్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థా యి నృత్య పోటీల్లో క్లాసికల్, ఫోక్, వెస్ట్రన్ విభాగాల్లో పోటీలు ఉంటాయనీ అన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తా మన్నారు. క్లాసికల్ విభాగంలో ఉత్తమ ప్రతిభకు రూ.5వేలు, గ్రూప్ బెస్ట్ పర్ఫార్మెన్స్‌కు రూ.10వేలు, ఫోక్ బెస్ట్ పర్ఫార్మెన్స్‌కు రూ.5వేలు నగదు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనే వారు సోలోకు రూ.800లు, గ్రూపుకు రూ.1000ల చొప్పున జూన్ 5వరకు ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు 9704056531, 9888485552 లలో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో దీపక్, రాజ్ కుమార్, మ ధు, సాయి, శ్రావణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ రక్షణపై పోలీస్ షీ టీం అవగాహన



నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ పోలీస్ షీ టీం సభ్యుల ఆధ్వర్యంలో మహిళల కు రక్షణ, భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమం ఏకశిల పార్కులో నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏకశిలా పార్కులో సమావేశంలో నేడు సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వేధింపులు, బ్లాక్ మెయిల్, మోసపూరిత విధానాలు ఇటువంటి అంశాల్లో మహిళలు ఏ విధంగా జాగ్రత్తగా ఉండాలో వరంగల్ పోలీస్ షీ టీం సబ్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ వివరించారు. మహిళలకు భద్రత, రక్షణ విషయాల్లో పోలీస్ షీ టీం అండగా ఉంటుందని ,మహిళలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా సెల్ నెంబర్‌లలో 8712685257, 87126 85142, 8712685270 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా పార్కువాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంగ రాజిరెడ్డి , ప్రధాన కార్య దర్శి పడాల సోమయ్య , గౌరవ అధ్యక్షులు చాడ దశరథ రామిరెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్, ఉపాధ్యక్షులు బొడ్డిరెడ్డి రాజిరె డ్డి, వరంగల్ పోలీస్ షీటీం ఎస్సై విద్యాసాగర్,హెడ్ కానిస్టేబుల్ సూర్యనా రాయణ, కానిస్టేబుల్ వంశీకృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

'సహృదయ'లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో సహృదయ వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్దులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల్లో టాస్క్ ఫోర్స్ టీం తనిఖీ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారం, పెద్దకోడపాక, శాయంపేట గ్రామాల్లోని విత్తన షాపులను శుక్రవారం మండల టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ షాప్‌లలోని రికార్డులను, లైసెన్స్‌లను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఏవో కె.గంగాజమున, తహశీల్దార్ సుభాషిని మాట్లాడుతూ విత్తనాలను,ఎరువులను అధిక ధరలకు అమ్మవద్దని, ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, కత్రిమ కొరత సష్టించవద్దని డీలర్లను హెచ్చరించారు. ఎరువులు, విత్తనాలు అమ్మినప్పుడు రైతులకు బిల్లు జారీ చేయాలన్నారు.ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ సాగర్, నరేష్ పాల్గొన్నారు.

నడికుడ : మండలంలో విత్తన డీలర్ల షాపులలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ ఆమోదించిన విత్తనాలు మాత్రమే షాపులలో ప్రభుత్వ నిబంధనల రేటు ప్రకారం రైతులకు అమ్మాలని లూజ్‌గా విత్తనాలు అమ్మ రాదని నడికూడ తహసిల్దార్ నాగరాజు, సీఐ రవిరాజు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నడికుడ మండల కేంద్రంలోని విత్తన డీలర్ల షాపులను మూడు శాఖల అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం షాపులోని స్టాక్ రిజిస్టర్ అలాగే విత్తనాలను పరిశీలించి అధికారులు షాపు యజమానులకు తగు సూచనలు ఇచ్చారు. రైతులకు విక్రయించవలసిన విత్తనాలు ప్రభుత్వ రేటు ప్రకారం అమ్మాలని అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని విత్తనాలు విడిగా అమ్మ రాదని తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు.

పరకాలలో జోరుగా విత్తనాల బ్లాక్ దందా..!





- డిమాండ్ ఉన్న విత్తనాలకే రైతుల మొగ్గు
- బినామి పేర్లతో బిల్లుల రశీదులు ఇస్తున్న వైనం
- గుమస్తాలు, బంధువుల ఇళ్లలో విత్తనాల డంపులు
- పత్తివిత్తనాల ప్యాకెట్ లేబుళ్లలో నకిలీ విత్తనాల విక్రయాలు
- ఐఎస్ఐ, అగ్మార్క్, క్యూఆర్ కోడ్ ఉన్నా స్కాన్‌కాని విత్తన ప్యాకెట్లు
- ఇతర రాష్ట్రాల నుండి పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాల దిగుమతి ?

నవతెలంగాణ-పరకాల

ఖరీఫ్‌సీజన్ ప్రారంభంకావడంతో అన్నదాతలు పత్తి విత్తన దుకాణాల వద్ద బారులు తీరి డిమాండ్ ఉన్న విత్తనాల వైపు మొగ్గుచూపుతున్నారు. లాభాలు వస్తే కుటుంబాలు బాగుపడతాయని ఆశతో విత్తనాలకోసం వ్యాపారుల వద్దకు వెళ్తే వారికి నచ్చిన విత్తనాలనే రైతులకు అంటగడుతూ అధిక దిగుబడులు వస్తాయని మోసం చేస్తున్నతీరు పరకాల పట్టణంలో రోజురోజుకు ఎక్కువ అవుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. లక్ష్యం ఘనం.. ఆచరణ శూన్యంలా ఉంది పరిస్థితి. ఆర్భాటాలకే ప్రాధ్యాన్యత నిస్తున్న అధికారులు సీజన్‌కు ముందు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన, అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలనే విక్రయించాలని, ఉత్తమమైన కంపెనీలు తయారు చేసే విత్తనాలనే డీలర్లు ఏజెన్సీల ద్వారా రైతులకు కొనుగోలు చేసేలా చూడాలని సమావేశాలు ఏర్పాటు చేస్తూ వ్యాపా రస్తులు ఇచ్చే విందులకు జై కొడుతూ మీరు చేసేది మీరు చెయ్యండి మేము చేసేది చేస్తాం అనే సంకేతాలు ఇవ్వడంతో మాకు అడ్డు ఎవరంటూ లేరనేత్తు ఒంటెత్తు పోకడలతో అందినంత దోచుకోవడమే పరిపాటిక మారింది.

ఈ పది పదిహేను రోజుల్లోనే పక్క రాష్ట్రాల నుండి అక్రమ కల్తీ విత్తనాలను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి డిమాండ్ గల పత్తివిత్తనాల ప్యాకెట్లలో లేబుల్స్‌మార్చి రైతులకు విక్రయిస్తూ వ్యాపారులు కోట్లకు పడగలెత్తుతున్నారు. మేము ఇపుడే కదా నాలుగురాళ్లు వెనకేసుకునేది అంటూ దుకాణాలను ముస్తాబు చేసి మంచి ప్యాకెట్ల కవర్లతో గిప్పులతో డబ్బులను దండిగా వ్యాపారులు దండుకుంటున్నారు. వ్యాపారులకు రాజకీయ అండదండలు, అధికారుల ఆశీస్సులు ఉండడంతో వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. పక్క రాష్ట్రాల నుండి ఎక్కువ మొత్తంలో కల్తీ విత్తనాలను వివిధమార్గాల ద్వారా తీసుకువచ్చి బంధువులు, గుమస్తాల ఇండ్లు కేంద్రంగా ఏర్పాటుచేసుకుని గుమస్తాలతోని ద్విచక్ర వాహనాల ద్వారా రెండు మూడు ప్యాకెట్లను తెచ్చి బట్టలవ్యాపారుల కవర్‌లో, కిరాణం షాపు కవర్లను పెట్టి ఫలానా ఏరియా కూడా పలాన వ్యక్తి ఇస్తాడు అంటూ ఎమ్మార్పీ బిల్లులు ఇవ్వకుండా అధిక ధరలకు అతి దగ్గర తెలిసిన వారికి వేరేపేరు మీద బిల్లులు ఇస్తూ ధనార్జనే లక్ష్యంగా దోచుకునేందుకు వ్యాపారులు ఎగబడుతున్నారు. విత్తన వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతూనే ఫలానా షాపు బంధువు దగ్గర వెళ్ల అక్కడ ఇస్తారు అనే ఢీ కోడ్ భాషలో పేపర్ల మీద రాసి ఇవ్వడంతో అధిక మొత్తం రూ. 1500 నుండి రూ.2500 మధ్య తీసుకొని 450 గ్రాములు గల ఓ పత్తి విత్తన ప్యాకెట్లు అందిస్తున్నారు.

సంబంధిత అధికారులు సైతం ముందస్తుగానే ప్రభుత్వ అనుమతితో ఏయే డిమాండ్ గల పత్తి విత్తనాలు డీలర్లకు, సబ్‌డీలర్లకు, ఏజెన్సీలకు ఆయా వ్యాపారులకు అందాయో వారి నుండే మా రైతుబంధువుల పేరిట ముందస్తుగా ఒక్కొక్క షాపు నుండి ఒక్కొక్క డీలర్ నుండి 10 పత్తి విత్తన ప్యాకెట్ల కంటే ఎక్కువగా తీసుకుంటూ ఇటు రైతులను అటు వ్యాపారులను నట్టేటముంచుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాజకీయ నాయకుల అండదండలతో విత్తన షాపులను సైతం నెలకొల్పుతూ రైతులకు విత్తనాలు దాఖలాలు లేకపోలేదు. పేరుకు మాత్రమే తనిఖీల పేరిట స్టాక్ రిజిస్టర్లు చూసినట్టు చూస్తూ వ్యాపారులు చెప్పిన విషయానికే మొగ్గుచూపుతూ నామమాత్రంగా తనిఖీలు చేస్తున్న తీరు సైతం లేకపోలేదని రైతులు వాపోతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన డిమాండ్ పత్తి విత్తనాలతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు ఆయా కంపెనీలు అందించిన ఎమ్మార్పీ ధరలకే కొనుగోలు చేసి రైతులు పంటలు పండించి అధిక దిగుబడి తెచ్చుకోలే తప్ప అన్ని విత్తనాలు నాణ్యమైనవే సరైనవే కల్తిలో ఎందులో ఉండవు అని అధికారులు చెబుతున్న తీరు ఎవరో చెప్పిన మాటలకు మొగ్గుచూపి సాంకేతిక యుఎస్ 7067 విత్తనాలపై విత్తన వ్యాపారులు వాటికి డిమాండ్ ఎక్కువ అని రైతులను నిలువు దోపిడీకి అడ్డుకట్ట వేయాలని రైతులు రైతు సంఘాలు వేడుకుంటున్నాయి.

విత్తనాల కొరత లేకుండా చర్యలు చేపడుతున్నాం :

వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్ రెడ్డి



ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది రైతులు పండించే పత్తి పంటకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను మార్కెట్లో వివిధ కంపెనీలతో విత్తనాలను ప్రవేశపెట్టింది అన్ని విత్తన కంపెనీలు నాణ్యమైనవే ఏ విత్తన కంపెనీ రైతు పండిస్తే దిగుబడి ఎక్కువనే వస్తుంది తొందరపడి ఆరటపడి ఇబ్బందులు పడొద్దు అందరికీ అందుబాటులో విత్తనాలు ఉన్నాయి. ప్రతి రైతు విత్తనాలు కొనుగోలు చేస్తే బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి. వ్యా పారులు విధి గా స్టాక్ రిజిస్టర్ తో పా టు నో టీసు బోర్డులు పెట్టి రైతులకు సహకరించాలి.

నాణ్యమైన విత్తనాలనే విక్రయిస్తాం : సూర్యదేవర సదానందం, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు



ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ఆయా విత్తన కంపెనీలు తయారు చేసిన విత్తనాలని రైతులకు అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ ధరలకే విక్రయించేటట్టుగా చూస్తాం. కల్తి విక్రయాలకు చోటు లేదు

అడిగిన పత్తి పత్తి విత్తనాలు ఇవ్వడం లేదు :

ఊరుగొండ ఓదెలు,

గొర్లవీడు రైతు



పరకాలలో మంచి నాణ్యమైన పత్తి విత్తనాలు ఇస్తారనే నమ్మకం తో పరకాలకు వస్తే వ్యాపారులు వారికి నచ్చింది ఇస్తూ సొమ్ము చేసుకుంటున్న తీరు బాధాకరం.

కొనుగోలు చేసేదాకా వదలరు :

మంచపల్లి శంకర్ రైతు



ఖరీఫ్ సీజర్ ప్రారంభం అవడంతో ముందస్తుగా వచ్చి నమ్మకమైన షాపులోకి వెళ్లి పత్తి విత్తన బ్యాగులు కావాలని అడిగితే వాటికి ధర ఎక్కువా మీరు కొనలేరు. నేను ఇచ్చింది తీసుకో నా మీద నమ్మకం లేదా అంటూ చెప్పడంతో చేసేది ఏం లేక వారిచ్చిన పత్తి విత్తనాలను కొనుగోలు చేసి వారిచ్చిన బ్యాగుతో వెను తిరగాల్సి వచ్చింది.

ఉద్యమకారులను సగర్వంగా సన్మానించుకుంటాం : నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ మలిదశ ఉద్యమకారులను సగర్వంగా సన్మానించుకుంటామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిఅన్నారు. శుక్రవారం హనుమకొండ నయీమ్‌నగర్ లోని ఒక ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచితస్థానం దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉండి తెలంగాణ ఉద్యమకారులను అవమాన పరిచారని విమర్శించారు. పశ్చిమనియోజకవర్గంలో జూన్3న హనుమకొండ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్‌హాల్లో ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జూన్ 1 నుండి ఉద్యమకారులు తమ జాబితాను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమర్పించాలని వారు కోరారు.

ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉద్యమకారులను గుర్తించడం జరుగుతుందని తనను కార్యక్రమ కన్వీనర్‌గా నియమించడం పట్ల ఇది పదవి కాదు తన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులతో పాటు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని, పదవీవిరమణ చేస్తున్న ఇన్స్‌స్పెక్టర్ బాలకష్ణ, ఎస్. ఐ మునిరూల్లా, ఏ. ఎస్. ఐలు సమ్మిలాల్, శ్యామ్ సుందర్, సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ యాకుబ్ రెడ్డిలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని, నేటి తరం పోలీసులకు వీరు స్ఫూర్తిగా నిలుస్తారని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్య పరి రక్షణకై నిరంతరం వ్యాయామం, యోగ సాధన చేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

ఈ కార్యక్రమములో ట్రైనీ ఐ. పి ఎస్ శుభం నాగ్,అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ అనంతరయ్య, ఆర్.ఐలు శ్రీధర్, స్పర్జన్‌రాజ్, చంద్రశేకర్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌కుమార్‌తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చరిత్రను రూపుమాపే కుట్రలను తిప్పికొడతాం

- మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నం నుంచి కాకతీయ కళా తోరణాన్ని తొలగించే నిర్ణయాన్ని వాయిదావేస్తే కాదని, విరమించేదాకా ఊరుకోబోమని అన్నారు. కాలేజీ జంక్షన్ వద్ద మాజీ ఎమ్మెల్యే వినయ్, భాస్కర్ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యలు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ చరిత్రను చెరపబోతే సహించబోమని హెచ్చరించారు. కాకతీయ కళాతోరణం రాచరికానికి గుర్తు అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజ్ఞానానికి చింతిస్తున్నామని అన్నారు.కాకతీయ కళాతోరణం రాచరికానికికాదు రాజసానికి, సుపరిపాలనకు గుర్తని అన్నారు. ప్రభుత్వ అనాలోచితంనిర్ణయాలపై పోరాడుతుంటే కేసులు పెడుతున్నారని తెలిపారు. కేసులకు ఆదరం, అరెస్టులకు బెదరమని, పోరాటమార్గం విడవమని స్పష్టం చేశారు. ఇది కాంగ్రెస్ నిర్ణయంగా భావించడం లేదని తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకోని వ్యక్తి.. చరిత్రపై అవగాహన లేని వ్యక్తి తెలంగాణ, ఓరుగల్లు చరిత్రను చెరిపివేయాలని చూస్తున్నాడన్నారు. ఆ దుశ్చర్య తప్పు అని చెప్పే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు తెలంగాణ చరిత్రను రూపు మాపాలని చేస్తున్న కుట్రలను తిప్పి కొడతామని హెచ్చరించారు. చరిత్ర గుర్తులను తొలగిస్తుంటే వరంగల్ జిల్లా మంత్రులు వ్యతిరేకించపోవడం సిగ్గు చేటు, కొండా సురేఖ, సీతక్క స్పందించాలి కోరారు. కాకతీయులు ప్రజల అవసరాలను దష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలు చేశారు. ప్రజా వ్యతిరేక పనులు చేయలేదని, తెలంగాణ ఓరుగల్లు చరిత్ర తెలుసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, సోదా కిరణ్, రంజిత్ రావు, సంకు నర్సింగ్, ఇమ్మడి రాజు లోహిత, రాజు నాయక్, పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, త్రిచక్ర అధ్యక్షులు ఇసంపల్లి సంజీవ్, జనార్దన్ గౌడ్, బీఆర్ఎస్వీ నాయకులు గండ్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంత్ చారి, టార్చ్ సంస్థ ప్రతినిధులు అరవింద్ ఆర్య, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యలన్నిటికీ త్వరలోనే పరిష్కారం



నవతెలంగాణ-సుబేదారి

ఉద్యోగుల సమస్యలన్నిటికీ త్వరలోనే పరిష్కారం ఉంటుందని టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. శుక్రవారం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఉపాధ్యక్షులు పల్లోరి మల్లేశం పదవీ విరమణ సన్మాన సభ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకులరాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా మారం జగదీశ్వర్, మోహన్ దాస్ హాజరై మాట్లాడారు. మల్లేశం 44 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ ప్రయాణంలో చిన్న మచ్చ కూడా లేకుండా ఉద్యోగ జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలన్నీ ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయని ఎన్నికల కోడ్ అనంతరం ముఖ్యమంత్రిని కలిసి మరొకసారి మన సమస్యలను గురించి వారికి విన్నవిస్తామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మల్లేశం తన 44 ఏళ్ల సర్వీస్ లో క్రమశిక్షణతో పనిచేశారని , ఆయన నుండి ఉద్యోగులుఎంతో నేర్చుకున్నారన్నారు. మోహన్ దాస్ మాట్లాడుతూ పల్లోరీ మల్లేశం వారి బావిజీవితం ఆయురారోగ్యాలతో వుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి యాదగిరి, వరంగల్ జిల్లా అధ్యక్ష లు గజ్జెల రామ్ కిషన్, కార్యదర్శి వేణు గోపాల్, ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, హనుమకొండ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, కత్తిరమేష్, మోయిస్, లక్ష్మీప్రసాద్, జిల్లా నాయకులు సదానందం, సలీం రాజమౌళి, రాజేష్ ఖన్నా సురేష్, రాంప్రసాద్, కలకోట్ల భరత్, అనుప్, రాజీవ్, మెహబూబ్, పైడి రాజు, ప్రణయ్, నవీన్, శివ, రియాజ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం : కాంగ్రెస్

నవతెలంగాణ-ఐనవోలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్‌పార్టీ ఐనవోలు మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మండల పార్టీ సమక్షంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, మండల అధికార ప్రతినిధి కొత్తూరి సునిల్ మాటాడు తూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం మగ్గవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల ఎలీషా, బరిగెల భాస్కర్, కొత్తూరి మధుకర్, రహీం బాషా, నందనం పిఎసిఎస్ డైరెక్టర్ బరిగెల బాబు, కొండేటి దిలీప్, కొత్తూరి ప్రతాప్, దోమకొండ హరీష్, బరిగెల ఏలియా, నాతి మహేందర్, దోమకొండ రమేష్, మరు పట్ల రాజారాం తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE
II - ADDL.JUNIOR CIVIL JUDGE
AT HANAMKONDA
O.S.NO. 128 OF 2024

Between:-
Mahamadh (Mohammad) Jaghangir ...Plaintiff
AND
To whom so ever.
TO
TO WHOM SO EVER CONCERNED

Whereas the above Plaintiff by name Mahamadh (Mohammad) Jaghangir has filed the above suit for declaration of legal his status to declare him as the legal heirs of deceased LATE.SMT.SHAREEFA BEE W/O MOHD.ISMAIL,and the said suit is posted to **13-06-2024** for General notice and objections if any.

Therefore any person having any objection shall approach the Hon'ble court on **13-06-2024 at 10.30 AM** in person and through a Pleader. If no objections are received the court will decide the matter on merits as per the record available holding no objections from any persons.

//BY THE ORDER OF THE COURT//
Sd/-
SYED JAFER AHMED SYED KHAJA MOINUDDIN
ADVOCATES,
H.No.1-1-1279,
Venkatadrinagar, Kazipet,
Date:15-05-2024 Hanamkonda dist.

పొగాకుకు దూరంగా ఉండాలి : డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



పొగాకుకు దూరంగా ఉండాలని, ఇలాంటి దుర్వ్యసనాల వలన కుటుంబాలు ఎన్నో వీధిన పడ్డాయని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. పొగాకు వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను 'పొగాకు కర్మాగారాలు-ఉత్పత్తులు నుండి పిల్లల సంరక్షణ' అనే అంశంపై వివరించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు మానవులకు ఎంతో ప్రమాదకరమని, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన వచ్చే కాన్సర్ వ్యాధులను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సుధీర్, డాక్టర్ రవీందర్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ అశోక్, డాక్టర్ జనార్థన్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రసన్న క్రిష్ణ, సీహెచ్‌ఓ సాంబయ్య, డాక్టర్ అజయ్ కుమార్, శేషయ్య, మురహరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బాక్సింగ్ శిబిరం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



జిల్లా క్రీడా విభాగం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాక్సింగ్ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా చింతకుంట్ల భాస్కర్ రెడ్డి హాజరై విద్యార్థులకు చదువుతో పాటు, క్రీడలు కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ రాజు మాస్టర్, పెసరు సారయ్య, గట్టు మనోహర్, మనోజ్, గజ్జెల రాజు, కిరణ్, రాజేందర్, అశోక్, చంద్రశేఖర్‌రెడ్డి, చందర్, రఘు, కిషన్ పాల్గొన్నారు.

విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఖండిస్తున్నాం

- టీఎస్ యూటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్

నవతెలంగాణ-లింగాలఘనపురం



తెలంగాణ విద్యాశాఖ సర్వశిక్ష అభియాన్‌లో 2400 కోట్ల భారీ స్కాంకు స్కెచ్ వేసినట్లు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిపై ఓ దినపత్రికలో వచ్చిన అసత్య కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధతకు మారు పేరుగా విధులు నిర్వహిస్తున్న విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారిపై అవినీతి ఆరోపణలు చేయడం తెలంగాణ బీసీ సమాజాన్ని కించపరచడమేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు, గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా పలుశాఖల్లో కీలక పదవులను సమర్థవంతంగా నిర్వహించిన కారణంగానే ప్రస్తుత సీఎం ప్రభుత్వంలో కీలకమైన విద్యాశాఖతో పాటు, ఇతర ఐదు ముఖ్యశాఖల్లో అదనపు బాధ్యతలు అప్పగించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నితంగా ఉండటం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన ఉన్నత పదవుల్ని నిర్వహించడం, బడుగుబలహీన వర్గాల, దళిత బహుజనలకు మేలుచేసే విధంగా పనిచేస్తున్న అధికారిపై అవినీతి ఆరోపణలు చేయడం తెలంగాణ దళిత బహుజన సమాజం జీర్ణించుకోని విషయమన్నారు. దళిత, బహుజన ఐఏఎస్ అధికారుల ఎదుగుదలను ఓర్వలేని ఒక ఉన్నత వర్గం అవినీతి ఆరోపణలు అంటగట్టి వారిని అభాసుపాలు చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. అవగాహన లేమితో అసంబద్ధ ఆరోపణలు చేస్తూ, లేనిది ఉన్నట్టుగా, ఉన్నది లేనట్లుగా కథనం అల్లడం ఆ పత్రికకే చెల్లిందని వారన్నారు. నిజం తెలుసుకోకుండా ఒక నిజాయితీ ఐఏఎస్ అధికారిపై ఇలాంటి నిరాధారమైన చౌకబారు ఆరోపణలు చేస్తూ.. కట్టుకథలు అల్లడం వారి అవగాహన లేమికి తార్కాణమని పేర్కొన్నారు. బీసి దళిత సామాజిక వర్గాలు, ప్రతిఒక్కరూ వారి కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు.



సీపీఎం నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తండ్రి మామిండ్ల ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని సీపీఎం నాయకులు శుక్రవారం పరామర్శించారు. మండల కేంద్రంలో రమేష్ రాజా స్వగృహంలో వారి సోదరులను, ఆ కుటుంబాన్ని సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం ఎల్లయ్య మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలం ఎల్లయ్య వామపక్ష ఉద్యమంలో కొనసాగారని, అంకిత భావంతో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉన్నారని తెలిపారు. నీతి నిజాయితీ నిబద్ధతకు కట్టుబడి పనిచేయడం, తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టుగా కొనసాగడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య కుమారులు మామిండ్ల శోభన్ రాజ్, మామిండ్ల రమేష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నవాబుపేట, పటేల్‌గూడెం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం ఎంపీడీఓ జలేందర్ రెడ్డి పరిశీలించారు. అంగన్వాడీ ద్వారా గర్భిణీ, బాలింతలకు, చిన్న పిల్లలకు, అందిస్తున్న పౌష్టికాహారం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

సీఐటీయూ, రజక వృత్తిదారుల సంఘం నాయకుల నివాళులు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండలంలోనీ వల్మిడి గ్రామ మాజీ సర్పంచ్ రాపర్తి కొమురయ్య తండ్రి రామస్వామి మృతి చెందగా వారి మృతదేహానికి రజక వృత్తి దారుల సంఘం, సీఐటీయూ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపర్తి, రాజు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మదార్,నాయకులు మినీలాపురం ఎల్లయ్య జ్యోతి, యాదగిరి, లోంక చంద్రమౌళి, డాక్టర్ లోంక మల్లేష్, మచ్చ సోమయ్య, చిట్యాల ఎల్లయ్య, మచ్చ ఎల్లయ్య, చిట్యాల వెంకన్న, చిట్యాల సంపత్, ఊరుకందుల రవి, రాయపర్తి యాకయ్య, లోంక ఉప్పలయ్య, లోంక రవి, చాగల్ పొలాస శీను తదితరులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల్లో తనిఖీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండల కేంద్రములోని మీ సేవా కేంద్రాల్లో శుక్రవారం తహసీల్దార్ వేంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. మీసేవ సెంటర్‌కు వచ్చిన లబ్ధిదారులు నుండి అధిక ధరలను తీసుకోవద్దని సూచించారు. అధిక ధరలు తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.



కొడకండ్ల : మీసేవ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాల్లో ప్రజల నుండి ఎలాంటి సర్టిఫికెట్ల విషయంలోనైనా డబ్బులు అక్రమంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ అంజయ్య అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్ద నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని మరొకసారి తమ దృష్టికి వస్తే మీసేవ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

శ్రీ హనుమాన్ ఆలయంలో హెూమం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో శుక్రవారం హెూమం కాల్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఉమానాథ్ శర్మ నేతృత్వంలో హనుమాన్ భక్తులు హెూమం యజ్ఞం కార్యక్రమం చేపట్టారు. 41 రోజుల దీక్షలో భాగంగా మాలదారన భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులతోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సీపీఎం పోరాటాలు

- ప్రారంభమైన జిల్లా స్థాయి రాజకీయ తరగతులు
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ. అబ్బాస్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్





దేశంలో, రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రజా సమస్యల పరిష్కారానికి అనునిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఎం అని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ. అబ్బాస్ అన్నారు. సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నియోజక వర్గ కేంద్రంలో ఐ కన్వెన్షన్ హాలులో శుక్రవారం ప్రారంభం కాగా,ముఖ్యఅతిథిగా ఎండీ అబ్బాస్ పాల్గొని మాట్లాడారు. వర్తమాన రాజకీయాలు, జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై బోధించారు. ప్రపంచవ్యాప్తంగా సరళీకృత ఆర్థిక విధానాలు అమలు జరిగిన దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలిందని, మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకృత విధానాలు దేశానికి ప్రజలకు తీవ్ర నష్టదాయకంగా అని అన్నారు. దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మిన ఘనకీర్తి మోడీకే దక్కిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అంటే దేశ సంపద, ప్రజల సొత్తు అని వాటిని స్వదేశీ విదేశీ బహుళజాతి కంపెనీలకు అమ్మేస్తూ, బడాబాబులకు దేశ సంపద అప్పనంగా కట్టబెట్టారని విమర్శించారు. ప్రజా ఉద్యమాలతో మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేది మార్క్సిజమే అన్నారు. పాలకవర్గాల తప్పుడు విధానాలను ప్రజలలో ఎండగడుతూ దేశంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని దేశ సార్వభౌమాధికారాన్ని రక్షించాలని పోరాడుతున్నామని తెలిపారు. రెండో పూట తరగతులు మూడు శోభన్ నాయక్ శాస్త్రి సమాజ పరిణామంపై బోధించారు. ప్రజా ఉద్యమాలలో ప్రజలకు అండగా ఉండేందుకు కార్యకర్తల్లో చైతన్యం నింపేందుకు ఈ రాజకీయ తరగతులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. కమ్యూనిస్టులతోనే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రజా సమస్యలపై పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు. జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల వేదికపై మొదటి రోజు మండల కార్యదర్శి మునిగెల రమేష్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేం దర్, కోడెపాక యాకయ్య, బోడ నరేందర్, ఎండి షబానా, బెల్లంకొండ వెంకటేష్, మండల కార్యదర్శి సాదం రమేష్, గంగాపురం మహేందర్, సారయ్య, గట్ల మల్లా రెడ్డి, గుండెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీ విధానాలపై పోరాడాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు

నవతెలంగాణ-జఫర్‌గడ్



మతోన్మాద బీజేపీ విధానాల పై పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం జఫర్‌గడ్ మండల కేంద్రంలో జనగామ జిల్లా పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. శిక్షణా తరగతుల ముగింపు సమావేశానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అధ్యక్షత వహించగా కునంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్షాల బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలకు కాలం చెల్లిందన్నారు. లౌకిక దేశమైన భారత దేశంలో మత రాజకీయాలు, మతోన్మాద శక్తులు అంతరించిపోక తప్పదని అన్నారు. కేంద్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకే పని చేసిందని, పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కమ్యూనిస్టులు, లౌకిక శక్తులతోనే ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ సాధ్యము, గడిచిన లోక్‌సభ ఎన్నికలలో దేశ ప్రజలు బీజేపీకి సరైన గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జనగాం జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి సమక్షంలో కునూర్ గ్రామం నుండి వివిధ పార్టీల నాయకులు బుల్లె దూడయ్య, శగా యాదగిరి, పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్థన్, జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లు, మండల కార్యదర్శి జువారి రమేష్, పెండ్యాల సమ్మయ్య, రాడపక సత్తయ్య, యాకుబ్ పాషా, జఫర్, కూరపటి చంద్రమౌళి, మంద బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు విత్తనాల షాపుల్లో తనిఖీలు







నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ రోహిత్ సింగ్ శుక్రవారం సందర్శించారు. మండలంలోని ఎరువుల దుకాణంలో జరుగుతున్న వివిధ పంటల విత్తనాల క్రయవిక్రయాలను పరిశీలించారు. మండల రైతులకు వివిధ పంటల విత్తనాలను సరిపడా అందుబాటులో ఉంచాలని ఎరువులను సకాలంలో పంపిణీ చేయాలని తెలిపారు. రైతులకు విత్తనాలు ఎరువుల కొరత రాకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారులతో సహా రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బందిని సంయుక్తంగా విత్తన విక్రయ కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహించవలసిందిగా ఆదేశించారు. ఫర్టిలైజర్ డీలర్స్ విత్తనాలు, ఎరువులకు సంబంధించిన రికార్డును సరిగ్గా మెయింటైన్ చేస్తూ ఉండాలని, విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని హెచ్చరించారు. ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ నిలువకు, ఈపాస్ మెషిన్‌లో గల నిల్వకు తేడా ఉండకుండా డీలర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీరా పరుశురాం నాయక్, తహసీల్దార్ వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్తినేని వెంకటేష్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : ఫర్టిలైజర్ షాపులో తనిఖీలు చేపట్టిన టాస్కోర్స్ టీం స్టాక్ రిజిస్టర్‌లో వివరాలు సరిగా లేనందున అమ్మకం నిలుపుదల నోటీసును ఇచ్చినట్లు అధికారుల బృందం తెలిపారు. శుక్రవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని ఎస్ఎస్ అగ్రీమాల్‌లో తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేనందున,స్టాక్ రిజిస్టర్ సరిగా వ్రాయనందున మొత్తం రూ.40 608 విలువైన పత్తి విత్తనాలుకు అమ్మకం నిలుపుదల నోటీసు అందజేశారు. నకిలీ విత్తనాలు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, తహసీల్దార్ వినయలత, ఎస్ఐ రాజు, మండల వ్యవసాయ అధికారి సీహెచ్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : మండల కేంద్రంలో గల పలు విత్తనాల షాపులను ఏసిపి అంబటి నరసయ్య, తహసీల్దార్ ఆంజనేయులు, ఎస్సై రవి యాదవ్ తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులు కొనుగోలు చేసే విత్తన ప్యాకెట్లకు కచ్చితంగా రసీదు తీసుకోవాలని, రసీదులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మేవారు ఉంటే వ్యవసాయ శాఖ వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శిరీష, ప్రశాంత్ పాల్గొన్నారు.



కొడకండ్ల : రైతుల వ్యవసాయానికి అవసరమైన పత్తి ప్యాకెట్లు, రసాయన ఎరువులు, వడ్ల సంచులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక తహసిల్దార్ అంజయ్య, ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల వద్ద నుండి అవసరమైన రసాయన ఎరువుల అమ్మకం విషయంలో ఫెర్టిలైజర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయొద్దని రైతు కొనుగోలు చేసిన సరుకులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫెర్టిలైజర్ షాపులు యజమానులను హెచ్చరించారు. అధిక ధరలు వసూలు చేస్తున్నారని రైతులు తమ దృష్టికి తీసుకు వస్తే అట్టి షాపులను సీజ్ చేయడంతో పాటు లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధింపులు ముగ్గురి పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

అదనపు కట్నం కోసం మహిళలను వేధిస్తున్న భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసినసంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అగాల రామారావు కూతురు మౌనికతో మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన కొనకంచి కొండల్‌రావుతో 2022 సంవత్సరంలో వివాహం జరిగింది. కొండల్ రావుకు 5లక్షల రూపాయలు కట్నం, ఎకరం భూమిని కట్నంగా మౌనిక తల్లిదండ్రులు పెద్ద ల సమక్షంలో వివాహం జరిపించారు. కాగా కొన్నాళ్ళ పాటు కాపురం సజీవంగా జరగగా భర్త కొండల్ రావు, అత్తమామలు లక్ష్మీ, నరసయ్యలు మౌనికను అదనపు కట్నం కావాలని శారీర కంగా, మానసికంగా వేధిస్తుండటంతో అనేక సార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ జరిపిన భర్త, అత్తమామల వేధింపులు అపలేదని పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసినట్లు తెలిపా రు. బాధితురాలు కొనకంచి మౌనిక ఫిర్యాదు మేరకు భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

పూర్తి స్థాయి వైద్యులను నియమించాలి

- సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల



స్థానిక ముప్పై పడకల హాస్పిటల్‌లో రానున్న వర్షాకాల సీజన్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయి వైద్యులను, సిబ్బందిని తక్షణమే ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో అనేక అందోళనలు, పోరాటాల ఫలితంగా పూర్తి స్థాయి వైద్యులను, సిబ్బందిని గత జిల్లా కలెక్టర్, వైద్య ఉన్నతాధికారులు ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ వైద్యాన్ని అందించారని కానీ డిప్యూటి షన్ పై ఇక్కడ పని చేస్తున్న ప్రభుత్వ వైద్యులను జిల్లాలోని పలు సెంటర్‌లకు బదిలీ చేయడంతో గత ఆరు నెలలుగా ఒక్కరూ, ఇద్దరు వైద్యులు, చాలిచాలని సిబ్బందితో మండల ప్రజలకు వైద్యం అందిస్తుండటంతో ప్రజలకు ప్రభుత్వ వైద్యం పూర్తి స్థాయిలో అందక ప్రయివేట్ హాస్పిటల్ వైద్యులను ఆశ్రయించి ప్రాణాలు కాపాడుకునే పరిస్థితి దాపురిస్తుందని అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ మండలమైన గార్లలో సుమారుగా 40 వేల మందికి పైగా జనాభాను కలిగి ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం 5 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో కార్పొరేట్ హాస్పిటల్ కంటే ధీటుగా ప్రభుత్వ హాస్పిటల్‌ను నిర్మించారని, వర్షాకాల సీజన్‌లో అనేక రకాలైన వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్యులు, సిబ్బంది లేక ప్రజలకు సకాలంలో వైద్యం అందక ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే ఈ హాస్పిటల్‌లో వైద్యులు అందుబాటులో లేక రోగుల ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరిగాయని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్యులు, సిబ్బందిని నియమించి ప్రజలకు ప్రభుత్వ ఉచిత వైద్యం అందించాలని కోరారు.



వైకుంఠధామం పనులను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

నవతెలంగాణ-జనగామ

వైకుంఠధామంలో జరిగే పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మోడ్రన్ వైకుంఠధామాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించి, పరిశీలించారు. స్నానపు గదులు, మరుగుదొడ్లను పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. రోడ్డుమార్గం పనులు, గేట్ వంటివి పటిష్టంగా ఉండాలని, మొక్కలను నాటాలని, వాటికి సంబంధించి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.అనంతరం నర్మెట్ట మండలంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను పర్యవేక్షించారు. పాఠశాలలో నిర్వహిస్తోన్న అభివృద్ధి పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో అమర్చే ఫ్యాన్‌లను తనిఖీ చేసి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, తదితర మౌలిక వసతుల పనులపై ఆరా తీశారు. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా,ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని, విద్యా బోధనకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా నర్మెట్ట మండలంలోని శివ శంకర్ ఎరువుల దుకాణాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల వివరాలు, రైతుల కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి, తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి రోజూ విత్తనాలు, ఎరువుల విక్రయాల స్టాక్ బోర్డు కనపడేలా షాపులో పెట్టాలని యజమానులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రాము, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలి

- జూన్ 3 నుంచి బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-జనగామ

బడి ఈడు పిల్లలను బడిలో చేర్చే బాధ్యత మనందరిదని మండల తహసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో సంపత్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ నరేందర్, ఎస్సై తిరుపతి, లేబర్ ఆఫీసర్ కుమారస్వామి, నోడల్ అధికారి వంగాల రాజేందర్ అన్నారు. మండల స్థాయి బడిబాట సన్నాహక సమావేశం శుక్రవారం మండల నోడల్ అధికారి వంగాల రాజేందర్ అధ్యక్షతన జనగామ మండల పరిషత్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో ఆయా శాఖల మండల అధికారులు పాల్గొని మాట్లాడారు. బడీడు పిల్లలను బడికి రప్పించి అందరూ కలిసికట్టుగా పనిచేసి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇది మన అందరి బాధ్యత అని అన్నారు. అంగన్వాడీలోని ఐదేళ్ల పిల్లలను దగ్గరలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని, ఐదు నుండి ఏడు తరగతులు పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత పాఠశాలలో చేర్పించాలని సూచించారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలో మౌలిక వసతులు సుందరీకరణ పనులను ప్రభుత్వం చేపట్టిందన్నారు. అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా జూన్ 3 నుండి 19 వరకు ఇంటింటా ప్రచారం ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ చేసి షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గ్రామస్థాయిలో సమావేశాన్ని నిర్వహించుకొని కార్యచరణ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల మెడికల్ ఆఫీసర్స్ మధుకర్, ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఎం.పుష్ప, నజిమున్నీసా, హాస్టల్ గార్డెన్స్ సంజీవ, కవిత, ప్రధానోపాధ్యాయులు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రకాశం, ఉప్పలయ్య, దూడల రమేష్, వీర నర్సయ్య, బొగ్గరపు శ్రీనివాస్, రాధాకృష్ణ, జయ శ్రీ, అన్నపూర్ణ, నాగరాజు, రాములు, ఇంద్రసేనారెడ్డి, అయిలయ్య, జయమున్నీసా బేగం, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఎండ వేడిమితో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గత మూడు రోజులుగా ఎండ వేడిమి, ఉక్కపోతతో పాటు వడదెబ్బతో తల దిమ్మదిరిగే విధంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. మధ్యాహ్నం పూట హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనదారులు బయటికి వెళ్లే విధంగా లేదు. గతంలో ఎండ వేడిమి మాత్రమే ఉండగా రోహిణి కార్తి ప్రవేశించిన తర్వాత వడదెబ్బ తీవ్రత పెరిగిందని జనం అంటున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భంలో చిన్నపిల్లలు, వృద్ధులు బయటికి వెళ్లినట్లయితే అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

పదవి విరమణ వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదు : ఎస్పీ



నవతెలంగాణ-మహబూబాబాద్

పోలీసు శాఖలో పనిచేసిన ఉద్యోగులకు పదవీ విరమణ వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదు అని ఎస్పీ రామనాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం పదవి విరమణ చేసిన ట్రాఫిక్ ఎస్ఐ పి. శ్యామ్ సుందర్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. పోలీస్ శాఖలో కానిస్టేబుల్ నుండి ఎస్ఐ వరకు 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేసిన పి. శ్యామ్ సుందర్ నిబద్ధతను కొనియాడారు. పదవీ విరమణ చేసిన పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని తెలిపారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిచారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, టౌన్ సీఐ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి

- మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలనుకునేవారు మున్సిపల్ కార్యాలయంలో ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు పట్టణ పరిధిలో ఫ్లెక్సీలు ఎక్కడపడితే అక్కడ, ఎలా పడితే అలా హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఇక నుంచి కుదరదని, మున్సిపల్ అనుమతి తీసుకున్న తర్వాతనే రాజకీయ పార్టీలు, ఇతర వ్యాపార, వాణిజ్య యజమానులు, విద్యాసంస్థలు ఎవరైనా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫ్లెక్సీల సైజును బట్టి రుసుము నిర్ణయించబడుతుందని, అనుమతి తీసుకోని వారిపై మున్సిపల్ ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలఅసౌకర్యం,ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేప్రాంతాల్లో అనుమతులు ఇవ్వబోమని చెప్పారు. రుసుము చెల్లించిన తర్వాత నిర్దిష్ట సమయాన్ని కూడా వారికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి ఖురేషి, మేనేజర్ కట్టస్వామి పాల్గొన్నారు.



విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి : ఏఈఓ సరిత

నవతెలంగాణ-మహబూబాబాద్

వర్షాకాలం సీజన్లో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు జాగ్రత్తలు పాటించాలని మల్యాల క్లస్టర్ ఏఈఓ సరిత అన్నారు. శుక్రవారం రజాలిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సరిత మాట్లాడారు. రైతులు లూజు విత్తనాలు కొనుగోలు చేయరాదని, విత్తన కొనుగోలు రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్లు, బిల్లులను పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రపరుచుకోవాలని అన్నారు. పక్క జిల్లా, రాష్ట్రాల నుండి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ, లూజ్ విత్తనాలు అమ్మినచో వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీలో పచ్చిరొట్ట విత్తనాలు జనము, జీలుగా, పిల్లి, పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని సొసైటీ లేదా ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నందు విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. జిలుగా విత్తనాలు 30 కిలోలకి రూ.1116, జనుమువిత్తనాలు 40 కిలోలకి రూ. 1448, పిల్లి, పెసర విత్తనాలు 20 కిలోలకి రూ.1084 ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఇంతకు మించి రైతులు ధర చెల్లించరాదని తెలిపారు.

టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు...



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని విత్తన షాపులను తనిఖీలు నిర్వహించారు.బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఆరు విత్తన దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఈతనిఖీల్లో విత్తనాలకు సంబంధించిన స్టాకురిజిస్టర్‌లను భౌతిక నిల్వలతో పోల్చి చూడడం జరిగింది. అలాగే ఆ విత్తనాలకు సంబంధించిన ఇన్ వాయిస్‌లను డెలివరీ చాలన్‌లను ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను తనిఖీ చేశారు. డీలర్లు అందరికీ స్టాకు రిజిస్టర్లను ప్రతిరోజు అప్డేట్ చేసుకొని అలాగే రైతులకు విక్రయించిన విత్తనా లను రిజిస్టర్లో నమోదు చేసి మండల వ్యవసాయ అధికారికి ప్రతిరోజు ఉదయం 10 గంటలలోపు సమర్పించాలని చెప్పారు. లూస్ విత్తనాలను కాలం చెల్లిన విత్తనాలను అమ్మినట్లయితే డీలర్ల పై తగిన చర్యలు సీడ్ యాక్టివ్ ప్రకారం తీసుకోబడతాయని హెచ్చరించారు. విత్తనాలకు సంబంధించి రికార్డులు సరిగ్గా మెయింటైన్ చేస్తూ బ్లాక్ మార్కెటింగ్ చేయకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మాలని సూచించారు. ప్రతి రైతుకు కూడా రసీదు ఇస్తూ రసీదు పై రైతు సంతకం తీసుకోవాలన్నారు. ఈ తనిఖీలలో భాగంగా శివశంకర్ ఫర్టిలైజర్స్ బచ్చన్నపేట దుకాణంలో ప్రత్తి విత్తనాలకు సంబంధించిన మహికో కంపెనీకి సంబంధించిన జుంగి, దండర్ ప్రత్తి రకాలు 180 ప్యాకెట్లకు సంబంధించిన ఇన్వాయిస్ కాపీలు కానీ డెలివరీ ఛానల్ కానీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు కానీ లేని కారణంగా ఆ విత్తనాలకు సీడ్ యాక్టు ప్రకారం స్టాఫ్ సేల్ నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రత్తి విత్తనాల విలువ రూ. 1,55,520గా ఉంది. ఈ ప్రతి విత్తనాలకు సంబంధించి సరియైన ఆధారాలు చూపించలేనందున స్టాఫ్‌సేల్ నోటీసు ఇస్తూ భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి విద్యాధర్ రెడ్డితో పాటు మండల తహసీల్దార్ విశాలాక్షి, పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు జరుగుతాయని, మండలంలోని డీలర్లు అందరూ ప్రతిదీ కూడా సక్రమంగా నిర్వహించుకోవాలని, అటువంటివారిని ఎవరినైనా గుర్తించినట్లయితే నోటీసులతో పాటు శిక్షలు కూడా పడతాయని హెచ్చరించారు.


కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-దంతాలపల్లి

కల్తీ విత్తనాల విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ఎస్సై కరుణాకర్, ఏవో కుమార్ యాదవ్ అన్నారు దంతాలపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాప్ష పై శుక్రవారం తనిఖీలు నిర్వహించి వారు మాట్లాడుతూ గుర్తింపు ఉన్న విత్తనాలనే అమ్మకాలు జరపాలని ఫెర్టిలైజర్ యజమానులకు సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మకాలు జరిపితే వారి లైసెన్సులు రద్దు చేయడంతోపాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగింది.స్థానిక ఎస్సై మాట్లాడుతూ పత్తి మరియు ఇతర విత్తనాలకు సంబంధించి ఎక్కడైనా నకిలీ విత్తనాల అమ్మకాలు జరిగితే తక్షణమే వారికి సమాచారం అందించాలని వారిపై కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విత్తన షాపులలో ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-బయ్యారం

మండలంలో వ్యవసాయ, పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సంయుక్తంగా విత్తన షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈతనిఖీలో ఎస్ఐ జి. ఉపేందర్, మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ నాయక్ పాల్గొన్నారు. తనిఖీలలో డెలివరీ చలనాలు, స్టాక్ రిజిస్టర్, ప్రిన్స్ ఫుల్ సర్టిఫికేట్, క్యాష్ బిల్ బుక్, జీవోటి సర్టిఫికెట్లు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, సుజాత ట్రేడర్స్, లక్ష్మీ గణేష్ షాపులలో తనిఖీలు చేశారు. మండలంలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మిన, అన్ అథరైజెడ్ కంపెనీ విత్తనాలు గాని, మొబైల్ వాహనాల ద్వారా కానీ, హ్యాండ్ టు హ్యాండ్ సేల్స్ విత్తనాలు అమ్మినట్లయితే క్రిమినల్ కేసులు, పీడీయాక్ట్‌లు పెట్టడానికి కూడా వెనకాడమని ఎస్ఐ జి. ఉపేందర్ షాపు యజమానులను హెచ్చరించారు. అదే విధంగా మండల వ్యవసాయ అధికారి సీడ్ యాక్ట్ ప్రకారంగా లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. అనధికారంగా గాని లేదా ఎవరైనా అపరిచితులు వచ్చి విత్తనాలు అమ్మినట్లయితే ఎస్ఐ లేదా వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలని, మండల టాస్పోర్ట్ టీం నిరంతరం పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగర, కిష్టు తండా, ఎల్బీ తండా గ్రామాల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను ఏఈ అశోక్‌తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్ళలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు. మూడు రోజుల్లో మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అభివృద్ధి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్య వెర్బల్ ఫ్యాక్టరీని మూసివేయాలి





- కారం మిల్లు (ఘాటు)తో ప్రజలు ఉక్కిరిబిక్కిరి
- ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో నెలకొల్పిన విద్యా వెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, కారం మిల్లు ఫ్యాక్టరీ ద్వారా ప్రజలపై విషవాయును వెదజల్లుతుందని, ఈ ఫ్యాక్టరీ వెంటనే మూసివేయాలని గ్రామస్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. శుక్రవారం ఫ్యాక్టరీ ఎదుట మరిపెడ ప్రజలు పెద్దఎత్తున తంలివచ్చి ఫ్యాక్టరీ గేటు వద్ద కార్మికులను లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. విషయం తెలిసిన జీఎం అక్కడికి రాగానే గ్రామస్తులు ఆయనను నిలదీశారు. గురువారం రాత్రి కారం మిల్లు ఫ్యాక్టరీ నుండి ఘాటు బయటికి రావడంతో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు, అనేకమంది అస్వస్థతకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలానికి మరిపెడ సీఐ హథీరామ్ నాయక్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న వారితో పలుసార్లు చర్చలు జరిపినప్పటికీ గ్రామస్తులు వినలేదు. ఈ సందర్భంగా గేటు ముందట టెంటు వేసి ఆందోళన చేయాలని యువకులు ప్రయత్నం చేయగా పోలీసులు దానిని అడ్డుకున్నారు. అనంతరం గేటు ముందు కూర్చొని నిరసన తెలిపారు. యజమాన్యం అనుసరిస్తున్న వైఖరిని వారు తప్పుపట్టారు. గ్రామస్తుల తరఫున ఐనాల పరశురాములు ఇతరులు మాట్లాడుతూ 2017లో మరిపెడ మేజర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు (టీఎస్ ఐపాస్)ద్వారా పొల్యూషన్ బోర్డు, వాణిజ్య పన్నుల శాఖ, రెవెన్యూ శాఖల ద్వారా ఒక్క ఫ్యాక్టరీకి పర్మిషన్ తీసుకొని ప్రారంభించి ఐదు ఫ్యాక్టరీలను అనుసంధానంగా నడుపుతున్నారని పరశురాములు ఆరోపించారు. ఈఫ్యాక్టరీ ప్రారంభించే రోజు సుగంధ ద్రవపదార్థాలు పసుపు, కుంకుమ,బంతిపూలు పూల మొక్కలతో ఈప్రాంతమంతా అభివృద్ధి అవుతుందని అంతేగాక ఈ ప్రాంతంలో భూములకు డిమాండ్ పెరుగుతుందని మాయమాటలు చెప్పి ఫ్యాక్టరీని నెలకొల్పినట్లు ఆయన పేర్కొన్నారు.వందలాది మంది నిరుద్యోగులు ఉన్న మరిపెడలో ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి ఉపాధి కల్పించారని, కేవలం మహిళలకు మాత్రమే డైలీ కూలీలుగా తీసుకుంటున్నారని వారు పనిచేస్తున్నారని తెలిపారు. అంతేగాక ఈ ఫ్యాక్టరీ ద్వారా బయటికి వెళ్లిన విషవాయువు పక్కనే ఉన్న నల్ల చెరువులోకి వెళ్లి నీరంతా కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఫ్యాక్టరీ నుండి వెళుతున్న కారం ఘాటుకు అనేకమంది వృద్ధులు, చిన్నపిల్లలు వివిధ వ్యాధిగ్రస్తులకు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. గత రెండు రోజుల నుండి విపరీతమైన ఎండలు దానికి తోడు కారం ఘాట్‌తో ప్రజలు ఉక్కిరిబిక్కిరికి లోనయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫ్యాక్టరీని మూసివేయాలని 2019 ఆనాటి కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన మూడు రకాల డిపార్ట్మెంట్లు వారు ఫ్యాక్టరీ వారు ఇస్తున్న మామూళ్లకు అలవాటు పడి ఈ ఫ్యాక్టరీ పై చర్యలు తీసుకోవడానికి ముందుకు రాకుండా మొద్దు నిద్ర వహిస్తున్నారని పరుశరాములు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ఫ్యాక్టరీని పర్మినెంట్ గానే మూసి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అప్సర్, లక్ష్మీనారాయణ, అలవాల ఉపేందర్, అజీజ్, యాకూబ్ పాషా, మీరా హుస్సేన్, ఎడెల్లి శివ, రేఖ రమేష్, యువకులు పాల్గొన్నారు.

సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి





- ఏఐకేఎంఎస్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కల్తీ విత్తనాలు,ఎరువులు అమ్మే కంపెనీలపై చర్య తీసుకోవాలని, రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, పండించిన అన్ని రకాల ధాన్యాలకు రూ.500 బోనస్ చెల్లించాలని ఏఐకేఎంఎస్ మండలాధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కొట్టం అంజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభాలే లక్ష్యంగా పనిచేసే ప్రైవేటు విత్తన కంపెనీలు రైతాంగానికి కల్తీ ఇవి నాణ్యతలేని విత్తనాలు అధిక ధరలకు అంటగడుతున్నారని అన్నారు. ప్యాకెట్‌ధర రూ.864 ఉండగా రూ.1500 నుంచి రూ.2000 వరకు అమ్ముతున్నారని అన్నారు. లక్షల ఖర్చు పెట్టి మిర్చి, పత్తి, వరి పంటలు పండిస్తున్న ఖర్చులకు కూడా రావడం లేదని మూలిగే నక్కపై తాటి పండు చందంగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటుండగా పాలకవర్గాలు చోద్యం చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 15 నాటికి అమలు చేస్తామని చెప్పడం సరికాదని అన్నారు. ఈసారి వర్షాలు పడ్డాయని ఋతుపవనాలు ముందుగానే వచ్చే విధంగా ఉన్నాయని రెండు లక్షల రుణమాఫీ చేయడం జూన్లో చేయడంవలన రైతుల సమస్యలు పరిష్కారం కావడానికి వీలవుతుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీల మీద ఉన్న శ్రద్ధ రైతాంగం మీద లేకపోవడం శోచనీయమని, రైతాంగానికి అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలను 75 శాతం సబ్సిడీపై ప్రభుత్వమే సరఫరా చేయాలని, క్రిమిసంహారక మందుల్లో కల్తీని అరికట్టాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించి అమలు చేయాలన్నారు. పంటల ప్రణాళికను తయారు చేసి అన్ని పంటలకు ముందుగానే మద్దతు ధరలను, బోనసును ప్రకటించాలని కనీసం మద్దతు ధర, రుణ విముక్తి చట్టాలను పార్లమెంటు ఆమోదించాలని, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఏఐకేఎంఎస్ మండల నాయకులు బెజ్జంకి బ్రహ్మాచారి, అంబటి నాగమల్లు, వాంకుడోతు హథిరాం, బండి రాజు, డి. రాజు, కొమురయ్య, కొమ్మనబోయిన మల్లయ్య, వీరయ్య ఓరుగంటి కృష్ణ, బెల్లి మురళి, దాసరి రాములు, లాదళ్ళ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కల్తీ విత్తనాలు ఎరువులు అమ్మే కంపెనీలపై చర్య తీసుకోవాలని, రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, పండించిన అన్ని రకాల ధాన్యాలకు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగిరి బిక్షం, బానోత్ నరసింహ, ఉపాధ్యక్షుడు పూనం లింగన్న, సహాయ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, పార్టీ సబ్ డివిజన్ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ మండల నాయకులు పాయం సమ్మయ్య, బిక్షం, లింగమల్లు, సంగన్న, ఐలయ్య, యుగేందర్, తుడుం వీరభద్రం, దొడ్డి తిరుమలేష్, బుచ్చయ్య, నాగేశ్వరరావు, శోభన్, మంగీలాల్, హన్మ, నిడికొండ మహేష్, స్వామి, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



భానుడి భగ... భగ..! భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు

- 44 డిగ్రీల మేర నమోదు, బయటకు రావాలంటే జంకుతున్న ప్రజలు

నవతెలంగాణ-తొర్రూరు

కొద్ది రోజులుగా తగ్గిన ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయి. రెండు రోజులుగా భానుడి ప్రతాపం వలన జిల్లా వ్యాప్తంగా ఎండ తీవ్రత 44 డిగ్రీల మేర నమోదైంది. ఈ ఏడాది మే ఆరంభానికి ముందే ఎండ తీవ్రత గరిష్ట స్థాయికి చేరింది. మే మొదటి వారంలో నుంచే వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఉపరితల ఆవర్తనం, ద్రోనీ కారణంగా అకాల వర్షాలు కురిసాయి. దీంతో వాతావరణం చల్లబడింది. అకాల వర్షాలకు రైతులు పంటల సాగుకు దుక్కులు కూడా చేసుకుంటున్నారు. మరో వర్షం కురిస్తే విత్తనాలు వేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ మేర 45 డిగ్రీల మేర ఉన్న ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా 38 డిగ్రీల లోపు పడిపోయాయి. ఈనెల 25న రోహిణి కార్తె రోజున వాతావరణం పూర్తిగా చల్లబడినప్పటికీ.. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. రోహిణి కార్తె తన ప్రభావం చూపిస్తుంది. జూన్ 7 వరకు ఈ కార్య ప్రభావం కొనసాగుతుంది. కాగా నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలో రాష్ట్రానికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుంది. రుతుపవనాలు వస్తే వాతావరణంలో మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. రెండు మూడు రోజులపాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వాతావరణ శాఖ ముందుగానే ప్రకటించింది. అదేవిధంగా గత మంగళవారం నుంచి ఎండ తీవ్రత ఉండగా బుధవారానికి మళ్లీ ఉష్ణోగ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలతో పాటు వడగాలులు కూడా వీస్తున్నాయి. దీనికి తోడు ఉక్కపోతలు పెరిగి ప్రజలు సతమతమవుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా పగటివేలల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. ఇక పగటిపూట రహదారులు కర్ఫ్యూను తలపిస్తున్నాయి.

వేసవి ఎండలకు రోడ్లపై నీళ్లు...

మహబూబాబాద్ : మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో మానుకోట పట్టణ రోడ్లపై మున్సిపల్ ట్యాంకర్ ఆధ్వర్యంలో నీరు చెల్లించారు. వాస్తవానికి ప్రకృతి విపత్తుల కింద వాతావరణంలో మార్పులు వచ్చినప్పుడు ఎండ వేడి 45 డిగ్రీలు దాటినప్పుడు ప్రకృతి విపత్తు కింద ప్రకటించవలసి ఉంటుంది. జిల్లా కేంద్రంతో పాటు అన్ని గ్రామాలు పట్టణ కేంద్రాలు రోడ్లపై నీళ్లు చెల్లించాలి. ప్రజలకు ప్రత్యేకంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఇదే క్రమంలో మానుకోట పట్టణంలో రోడ్లపై నీళ్లు చల్లించడం కొంత ఉపశమనం కలిగించింది.



పొగాకు ఉత్పత్తులను నిషేధించాలి

- ప్రముఖ సామాజికవేత్త, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ అశోక్

నవతెలంగాణ-మహబూబాబాద్

పొగ త్రాగే వారిలో శ్వాసకోశ వ్యాధులు, లంగ్ క్యాన్సర్లు, గుండె జబ్బులు బారిన పడతారని, పొగాకు ఉత్పత్తులను పూర్తి స్థాయిలో నిషేధించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని హస్తినాపురి కాలనీలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది కొండ బత్తుల యాదగిరి అధ్యక్షతన జరిగిన నో టొబాకో డే కార్యక్రమానికి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో ధూమపాన నిషేధం పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం పాల్గొన్న వారిచే ధూమపానం చేయమని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు గుంజే హనుమంతు, మాజీ వార్డ్ మెంబర్ గీసుకొండ శేఖర్, సీనియర్ లెక్చరర్ ఏనుగుతల ఉప్పలయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం నాయకులు కేదాసు వాసుదేవ్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఏలేటి రమేష్, ఆరోగ్య మిత్ర సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక.. మట్టి మాఫియా..!



- యథేచ్ఛగా ఇసుక, మట్టి తరలింపు
- కాసులు కురిపిస్తున్న అక్రమ దందాలు
- పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులు

నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూరు రూరల్

అక్రమ ఇసుక, మట్టి దందా రాయుళ్ల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కుంటలు, చెరువులు, వాగులను వదలకుండా వాటిని గుల్ల చేస్తున్నారు. కనిపించిన ఇసుక మట్టిగుట్టలను యంత్రాల సాయంతో తోడేస్తున్నారు. చెరువుల మట్టి తోలకంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి కనిపిస్తున్న... రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. తొర్రూరు డివిజన్లోని పలు మండలాల్లో, మండలంలోని అనేక గ్రామాలలో అక్రమ ఇసుక, మట్టి, రేగడి గత కొన్ని రోజులుగా అక్రమంగా జోరుగా సాగిస్తున్న ఈ దందా అక్రమార్కుల పై కాసుల వర్షం కురిపిస్తుంది. గుట్టలను తవ్వి అక్రమార్కులు మట్టిని భారీ మొత్తంలో తరలిస్తున్నారు. పగలు రాత్రి వేళల్లో బహిరంగంగానే యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు జరుపుతున్న సంబంధిత అధికారుల్లో ఏమాత్రం చలనం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏకంగా జేసీబీలు పెట్టి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా భారీగా ఇసుక, మట్టి, రేగడి తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ మట్టి విలువ రూ.800 నుంచి రూ.1000 వరకు, టిప్పర్‌కు రూ.4000 నుంచి రూ.5000 వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు ఉండడంతో ఇదంతా వారి కనుసన్నలోనే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మండలంలోని గోపాలగిరి, ఫత్తేపురం, నాంచారి మడూరుతో పాటు వివిధ గ్రామాల్లో చెరువుల్లో రేగడి మట్టిని యథేచ్ఛగా తోడేస్తున్నారు. ఆయా గ్రామాల్లోని పెద్ద చెరువుల్లో ఉదయం, రాత్రి వేళల్లో జేసీబీలతో వందలాది ట్రాక్టర్లతో మట్టిని తోడుతూ చుట్టు పక్కల ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. చెరువుల్లో జేసీబీలతో ఇష్టారాజ్యంగా మట్టిని తోడటంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. చెరువులోని సారవంతమైన మట్టిమొత్తం తోడేస్తుండటంతో భవిష్యత్‌లో చెరువుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐబీ అధికారుల రెవెన్యూ అధికారుల అండదండలతోనే అక్రమ వ్యాపారం సాగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం రాత్రి నుండి గోపలగిరి గ్రామంలోని చెరువులో ఫతేపురం గ్రామ శివారులోని ఇటుక బట్టీలకు రాత్రి వేళ అక్రమంగా నల్లరేగడి మట్టిని తరలిస్తున్నారు. గత సంవత్సరం రేగడి మట్టిని అక్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి చెరువులోకి బోల్తాపడిన సంఘటన చోటు చేసుకుంది.గత కొన్ని రోజులుగా గ్రామంలో నల్లరేగడి అక్రమంగా రవాణా చేస్తూ ఉన్నారని అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేసిన చూసీచూడనట్టుగా వదిలేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఇటుక బట్టీల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఐబీ, రెవెన్యూ, మైనింగ్ అధికారుల మౌనం...

చెరువులను కాపాడాల్సిన ఐబీ అధికారులు, కేసులు పెట్టాల్సిన మైనింగ్ అధికారులు మౌనం వహిస్తూ రెవిన్యూ అధికారులకు ఫోన్ చేసిన పట్టించుకోకుండా అధికారులకు వత్తాసు పలుకుతున్నారని, అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు. తాజాగా లోకసభ ఎన్నికల్లో అధికారులు బదిలీ జరగగా జూన్ 4 తరువాత అధికారులు ఎవరి స్థానాల్లో వారు బదిలీ కావచ్చు అనే ఊహాగానాలతో అధికారులు అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి చెరువులను కాపాడాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి...

ఇదిలా ఉండగా ఇసుక ఇసుక మట్టి రేగడి మొరం తరలించడానికి అన్ని అనుమతులు తీసుకొని తీసుకెళ్లాల్సిన అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండానే తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడినట్లైంది. నిబంధనల మేరకు ప్రభుత్వానికి రుసుము చెల్లించి తరలిస్తే బాగుంటుంది.

నిబంధనలు ఇలా...

ఏదైనా ప్రభుత్వ భూమిలో మట్టి, ఇసుక, రేగడి, మొరం తవ్వి ఇతర ప్రదేశాలకు తరలించాలంటే రెవెన్యూ మైనింగ్ ఇరిగేషన్ శాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. తాము ఎంత విస్తీర్ణంలో చెరువు మట్టిని ఇసుకను తరలించుతామని దరఖాస్తు చేసుకుంటే అధికారులు ఆ దరఖాస్తులను పరిశీలించి క్యూబిక్ మీటర్ల ప్రకారం రుసుము కట్టించుకొని అనుమతి ఇస్తారు. అధికారులు అనుమతి ఇచ్చిన మేరకే మట్టిని ఇసుకను తరలించాల్సి ఉంటుంది. ఒకవేళ రైతులు తమ పొలాలకు చెరువు మట్టిని తలలించాలనుకున్న... ఈ మూడు శాఖల నుంచి అనుమతులు తప్పక తీసుకోవాలి. కాకపోతే రైతులు ప్రభుత్వానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదు. తొర్రూరు కేంద్రంగా పలు గ్రామాల నుండి జరుగుతున్న ఈ అక్రమ దందాలను అరికట్టాలని పలువురు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

సహజ వనరులను రక్షించండి : బొల్లం అశోక్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు



తొర్రూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలలో ఇసుక, రేగడి మట్టి, మొరం, మట్టి మాఫియా చెలరేగిపోతున్నాయని అధికారులు వీరిపై చర్యలు తీసుకొని సహజ వనరులను రక్షించాలి. దీనివలన ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి పడుతుందని, అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం సమంజసం కాదు. డివిజన్లోని ఆకేరు, పాలేరు వాగుల నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్నారు. ప్రభుత్వ చెరువుల నుండి రేగడి మట్టిని అక్రమార్కులు తరలిస్తున్నారని ఆయా శాఖల అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



బడిబాటను విజయవంతం చేద్దాం

- ఎంపీడీవో వేణుమాధవ్

నవతెలంగాణ-పెద్దవంగర

త్వరలో జరగనున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమం పై ఎక్స్ రోడ్డు ప్రాథమిక పాఠశాలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం కొనసాగుతోందని, విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. అధికారులు సమన్వయంతో బడిబాట కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ బడుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే సకల సౌకర్యాలతో పాటుగా, నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, ఏపీఎం రమణాచారి, ఎంఎస్ఓ కళాధర్, చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆశాలకు ఎగ్జామ్స్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ - ములుగు

ఆశాలకు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశా వర్కర్స్ యూనియన (సీఐటీయూ) ఆధ్వర్యంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ, డీఎంహెచ్ఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో 33 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, ప్రారంభం నుండి ఇప్పటివరకు అనేక రకాలుగా ప్రభుత్వం ఇచ్చిన శిక్షణలు పొందారని అన్నారు. రిజిస్టర్లు రాయడం, ఆన్లైన్ పనిచేయడం, ప్రజలకు మందులు అందజేయడం, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందిస్తున్నారని అన్నారు. కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని అన్నారు. వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డు కూడా ప్రకటించిందని, కానీ, ఆశాలకు కొత్తగా ఎగ్జామ్స్ పెట్టి వారి శక్తి సామర్థ్యాలను నిరూపించుకోమని చెప్పడం సమంజసం కాదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే ఎగ్జామ్స్ నిర్వహించాలని అనుకుంటే ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆశాలు పోరాటాలు చేసిన ఫలితంగా అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనం లాంటి హామీల అమలుకు పూనుకోవాలే తప్ప కొత్త సమస్యలు తెచ్చి పెట్టడం న్యాయం కాదని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం రూ.18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అన్నారు. ప్రతి నెల 2వతేదీనే వేతనాలు ఇవ్వాలన్నారు. పెండింగ్



సర్వే డబ్బులు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా నాయకులు గుండెబోయిన రవిగౌడ్, రాజ్యలక్ష్మి, సరిత, శివకుమారి, అరుణ, కాంత తదితరులు పాల్గొన్నారు.

పొగాకు గుట్కాలు అమ్మితే చర్యలు

డీఎంహెచ్ఓ అప్పయ్య



నవతెలంగాణ - ములుగు

పొగాకు గుట్కాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య తెలిపారు. ములుగులో శుక్రవారం పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. జిల్లా ఆస్పత్రి నుండి ర్యాలీని అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. వైద్య ఆరోగ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నాయన మాట్లాడారు. భారతదేశంలో ప్రతి 8 మంది యువకులలో ఒకరు పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడుతున్నారని తెలిపారు. దేశంలో 3లక్షల పైచిలుకు మరణాలు కేవలం పొగాకు ఉత్పత్తులు వాడటం వల్లే సంభవిస్తున్నాయని అన్నారు. గ్లోబల్ అడల్ట్ టుబాకో సర్వే ప్రకారం ధూమపానం పొగాకు వినియోగం మొత్తం 10.38 శాతం ఉన్నదని తెలిపారు. సిగరెట్, టొబాకో ప్రోడక్ట్ యాక్ట్ 2003 అమలుకు జిల్లా కలెక్టర్, పోలీస్ సహకారంతో ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహిస్తామని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో బస్టాండ్లో,రైల్వేస్టేషన్లో, సినిమా హాల్లో, మార్కెట్లో, విద్యాసంస్థలు, ఆసుపత్రులు వంటి ప్రదేశాలలో పొగాకు, పొగాకు ఉత్పత్తులు వాడటం, అమ్మకం జరిపితే రూ.2000 జరిమానాతో పాటు జైలు శిక్ష ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాలు లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులను విక్రయించినా జరిమానా విధిస్తారని అన్నారు. ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రవీందర్, డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్, రాయిని గూడెం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, డెమో తిరుపతయ్య, జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్స్ వంగేటి వెంకటేశ్వర్లు, పి భూపాల్ రెడ్డి, సిహెచ్ఓ దుర్గారావు, పి సంపత్‌రావు, హెల్త్ ఎడ్యుకేటర్లు సంపత్, భాస్కర్, పీహెచ్‌సీ రాయనిగూడెం, ఎంఎల్‌హెచ్ఎస్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



గణపురం : పొగాకు వాడడం ఆరోగ్యానికి హానికరమని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి స్వాతి అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా నేను నా జీవితంలో ఏ రకమైన పొగాకు ఉత్పత్తులను ఎప్పుడూ ఉపయోగించనని, తిననని ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు ఉత్ప త్తుల వాడకం నుండి పర్యావరణ రక్షణకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు సిబ్బంది కృష్ణవేణి, విజయలక్ష్మి, పరమేశ్వర్, అనసూయ పాల్గొన్నారు.


మొగుళ్ళపల్లి : పొగాకు ఉత్పత్తుల వాడటం ఆరోగ్యానికి హానికరమని డాక్టర్ స్వప్న అన్నారు .ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాణి ఆదేశానుసారం డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకు తీసుకోవడం ద్వారా గొంతు క్యాన్సర్, గుండెపోటు వంటి వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలు పొగాకును తీసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, స్టాఫ్ నర్స్ సరిత, ఆఫీస్ సబార్డినేట్ శ్రీను, మొగుళ్ళపల్లి సబ్ సెంటర్ ఆశాలు కవిత, స్వరూప, స్వప్న, లావణ్య రమణ, సునీత పాల్గొన్నారు.



వాజేడు : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో మొరుమూరు గ్రామ పంచాయతీలో అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. పల్లె ధావఖాన వైద్యాధికారి డాక్టర్ గ్యానస, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మహదేవపూర్ : ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సంద ర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం వైద్యాధికారిణి డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలతో ఏ రకమైన పొగాకు ఉత్పత్తులను ఎప్పుడూ ఉపయోగించనని, తిననని ప్రతిజ్ఞ చేయించారు. పీహెచ్ఎన్ నీరజ, హెల్త్ సూపర్‌వైజర్ సమ్మక్క హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమ ణయ్య స్టాఫ్ నర్స్ కీర్తి, విజయ, డీఈఓ వెంకటేష్, ఏఎన్ఎంలు సుశీల, హేమలత, వెంకటమ్మ, విజయ పాల్గొన్నారు.



అలాగే మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో, హెల్త్ వెల్నెస్ సెంటర్స్‌లో శుక్రవారం పొగాకు వల్ల కలిగే ఆరోగ్య నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ విజయకుమార్, హెల్త్ సూపర్వైజర్ మసూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో అందించేనా ?



ఇంకా పాఠశాలలకు చేరని పుస్తకాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

నూతన విద్యా సంవత్సరం జూన్ 12న ప్రారంభం కానుంది. మల్హర్‌రావు మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు కావాల్సిన పాఠ్య పుస్తకాలు ఇప్పటికే జిల్లా కేంద్రానికి చేరినట్లు తెలుస్తోంది. కానీ, మండలానికి తరలించడంలో అలస్యమవుతోంది. దీంతో విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు సకాలంలో అందేనా ? అనే సందేహాలు వ్యక్తమ వుతున్నాయి. అధికారులు పర్యటిస్తున్నా ఇంకా పుస్తకాలు రాలేదు.

ప్రభుత్వ బడుల్లో, వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అవసరమయ్యే పాఠ్య, నోట్ పుస్తకాలు జిల్లాకు చేరుకున్నట్లుగా తెలిసింది. కానీ మండలానికి చేరకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలున్నాయి. దీంతో ఈసారైనా పాఠ్య పుస్తకాల పంపిణీ విద్యాశాఖ సకాలంలో పూర్తి చేస్తుందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. గతేడాది సరిగ్గా సరఫరా చేయకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు సకాలంలో ఇవ్వలేదు. నెల రోజులు ఆలస్యంగా అందడంతో విద్యాబోధనకు అనేక ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలు ప్రారంభం కాకముందే పాఠ్య పుస్తకాలు అందించాలంటే మండల విద్యాశాఖ అధికారులు పాఠ్య పుస్తకాలు మండలంలోని కొయ్యూర్ ఎంఆర్సి భవనానికి తరలించే ప్రయత్నం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



సకాలంలో అందిస్తాం : ఇన్‌చార్జి ఎంఈఓ దేవానాయక్

పాఠ్య పుస్తకాలు సకాలంలో అందిస్తాం. ఇందుకు సంబంధించిన సరఫరా కార్యక్రమం వేగంగా కొనసాగుతుంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాం.జిల్లా కేంద్రానికి ఇప్పటికే పాఠ్య పుస్తకాలు చేరాయి. త్వరలో మండల కేంద్రానికి వస్తాయి.

మండల పరిస్థితి ఇలా...

మండలంలో 5 జిల్లా పరిషత్, 27 ప్రాథమిక పాఠశాలలు, రెండు ప్రాథమికోన్నత, ఒక మోడల్ స్కూల్,ఒక కస్తూర్బా ఆశ్రమ పాఠశాల మొత్తం 37 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 1848 మంది విద్యార్థులు విద్యనభ్య సిస్తున్నారు. వీరికి ఈ ఏడాది 5,378 పాఠ్య పుస్తకాలు అవసరమవుతున్నాయి. గత విద్య సంవత్సరంలో ఇప్పటికే 20 శాతం పంపిణీ చేశారు. కానీ ఈ విద్యా సంవత్సరం ఇంకా పుస్తకాలే చేరలేదు.

పాఠశాలలు పునర్ ప్రారంభానికి ముందే మండల విద్యాశాఖ కార్యాలయానికి అధికారులు పాఠ్య పుస్తకాలు అందించాల్సి ఉంది. కానీ ఈ ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతోంది. ఈసారి కూడా పాఠ్య పుస్తకాల పంపిణీకి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సగం యూనిఫార్మ్ కుట్టలే...

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్ లను అందించే బాధ్యతను ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది.పాఠశాలలు ప్రారంభం అయ్యే వరకు విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేలా విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు.ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ లు అందించాలనే ప్రభుత్వ ఆశయం నెరవేరెలా లేదు. కారణం బడులు ప్రారంభానికి ఇంకా 12 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఏక రూప దుస్తులు మాత్రం సగం కూడా కట్టలేదని తెలుస్తోంది. స్వయం సహాయక సంఘాలకు క్లాత్ ఏప్రిల్ నెలలో ఇవ్వాల్సి ఉండగా మే 15న ఇవ్వడంతో దుస్తులు అందడం అలస్యమయ్యేలా కనిపిస్తోంది. మండలంలోని 15 గ్రామపంచాయితీల పరిధిలో 36 పాఠశాలలకు సంబంధించి 1596 మంది విద్యార్థుల దుస్తులు కుట్టాల్సి ఉంది. మే నెల 24 లోపే మహిళ సంఘాలు పాటశాలను సందర్శించి వివరాలను నమోదు చేసుకోవాలని మహిళ సంఘాలకు ఆదేశాలు అందడంతో పూర్తి వివరాలు సేకరించడంలో, క్లాత్ అందజేయడంలో ఆలస్యం కావడంతో దుస్తులు అందడం కష్టతరంగా మారింది. మండలంలో తాడిచెర్ల, కొయ్యూర్ మొత్తం రెండు మాత్రమే కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 1596 మంది విద్యార్థుల్లో 746 మంది బాలురు,850 మంది బాలికలు ఉన్నారు. ఇప్పటికి 781 మందికి మాత్రమే ఏకరూప దుస్తులు కుట్టారు. ఇంకా 815 మంది విద్యార్థులకు దుస్తులు కుట్టాల్సి ఉంది.

కుట్టు కూలి తక్కువతో అనాసక్తి..

విద్యార్థులకు ప్రతియేటా రేండు జతల యూనిపామ్ లను అందిస్తున్నారు.ఒక్కొక్క జతకు రూ.50 చొప్పున, రెండు జతలకు రూ.100 చొప్పున మహిళ సంఘానికి అందిస్తారు.ప్రభుత్వం అందించే కుట్టుకూలి చార్జీలు సరిపోవని గ్రామ ఐక్య సంఘాలు పేర్కొంటున్నాయి.దీంతో కొంతమంది ఆసక్తి చూపడం లేదు.గతేడాది వరకు పాఠశాల విద్యార్థులకు యూనిపామ్ లను అందించే బాధ్యతను హెచ్ఎం లకు అప్పజేప్పేవారు పాఠశాల విదులతో పాటు ఈ భారం కావడంతో యూనిపామ్ ల బాధ్యతను గ్రామ ఐక్య సంఘాలకు అప్పగించారు.గతేడాది స్టిచింగ్ చార్జీలు గిట్టుబాటు కాకపోవడంతో సకాలంలో స్టిచింగ్ చేయకపోవడంతో యూనిపామ్ లు అందించడంలో ఆలస్యమైంది.ఈ విద్య సంవత్సరం ఎలాంటి అవరోధాలు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకుంటామని చెప్పిన గత సంవత్సరం లాగే దుస్తుల పంపిణీలో ఆలస్యం అయ్యేలా ఉంది.

రాష్ట్ర అవతరణ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించాలి

నవతెలంగాణ -భూపాలపల్లి

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయం నుండి అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2న ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపాన్ని అందంగా ముస్తాబు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని సూచించారు. ఐడీఓసీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఐడీఓసీ కార్యాలయానికి ఉదయం 8:30గంటల వరకు చేరుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



10వ తేదీ వరకు పనులు పూర్తి చేయాలి

: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ -భూపాలపల్లి

జూన్ 10వ తేదీ వరకు పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాలు కల్పన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధిదికారులు, ఎంపీడీవో, ఎంపీవోలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎ ఏపీఓ, ఏపీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. టజూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని 10లోపు అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే నివేదిక అందజేస్తే ఎంపీడీవోలతో, మండల ప్రత్యేక అధికారులతో తనిఖీ చేపిస్తామని తదుపరి నిధులు విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఎక్కడైనా పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణం అవ సరం ఉంటే 2వ తేది వరకు నివేదిక అందజేయాలని డీఈఓను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మి షన్ల శాతం పెంపొందించేందుకు బడిబాట కార్య క్రమం చేపట్టాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా 319 ప్రాథమిక పాఠశాలలో ఉత్తమమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు తెలి య చేయాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 5 తరగతి వరకు చదివిన విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాలలో చేరే విధంగా చూడాలని, పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ఏ ఏ కళాశాలల్లో చదువుతు న్నారనే విషయాల గురించి నివేదిక తయారు చేయాలని అన్నారు. కొంత మంది బాలికలు పదవ తరగతి పూర్తి అవడంతో చదువు మాన్పిస్తుంటారని వారిని గుర్తించి తల్లి దండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి చదివించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థుల డ్రాప్ అవుట్స్ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, మండల మహిళా సమాఖ్య సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లను, ప్రభుత్వ ఉపాధ్యా యులులను, ఐకేపీ సంఘాలను భాగస్వాములను చేస్తూ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పిల్లల సమాచార సేకరణకు ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారు. దివ్యంగ పిల్లల వివరాలు సేకరించి నివేదిక అందించాలని అన్నారు. మధ్యలో బడి మానేసిన పిల్లల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలోనే భూపాలపల్లి జిల్లాలోని కేజీబీవీలు బెస్ట్ పాఠశాలలుగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డీఈఓ రాంకుమార్, డీపీఓ నారాయణరావు, డీఆర్డీఓ నరేష్, సెక్టరల్ అధికారి కిషన్‌రావు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో విత్తనాలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రం లోని లక్ష్మీ ఎరువులు, పురుగుమందులు విత్తనాల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణం లోని విత్తనాలను పరిశీలించి, విత్తనాలకు సంబంధించిన కంపనీ వివరాలను, ఎమ్మార్పీ ధరలను, కంపెనీ నుంచి విత్తనాలను దిగుమతి చేసుకున్న రసీదులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ నేరుగా రైతులకు ఫోన్ ద్వారా సంభాషించి విత్తనాలు ఎమ్మార్పీ ధరలకే విక్రయించారా లేదా అధిక ధరలకు విక్రయించారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వానాకాలం 2024 పంటకు జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో స్టాక్ పెట్టుకున్నామని, రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎక్కడా విత్తనాల కొరత రాకుండా అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయం కాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ఇందుకు టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దు, ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్దే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, ములుగు ఏడి శ్రీపాల్, ఏఓ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

విత్తన కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి

ఏడిఏ ఎన్ శ్రీధర్, ఎంఏఓ పోరిక జైసింగ్

నవతెలంగాణ -తాడ్వాయి



రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడిఏ ఎన్ శ్రీధర్, మండల వ్యవసాయశాఖ అధికారి పోరిక జైసింగ్ అన్నా రు. శుక్రవారం మండలంలోని కామారం గ్రామపంచాయతీ ఆవరణలో రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్త నాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకో వాలన్నారు. ఎవరైనా లూజు విత్తనాలమ్మితే వ్యవసాయ శాఖకు కానీ, పోలీ సులకు కానీ సమాచారం అందించాలన్నారు. నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే 2024 వానాకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచే ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులు పండించే పంటలకు తప్పనిసరిగా క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాల న్నారు. పత్తి పంటలో బీటీ విత్తనాలు అన్నీ కూడా ఒకే రకంగా ఉంటాయని, బీటి 3కి అనుమతి రాలేదని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏవో జై సింగ్, ఏఈఓలు జిజే రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ర్యాంపుల అక్రమాలను వెల్లడిస్తాం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలంలో ఉన్న ఇసుక ర్యాంపులల్లో జరిగిన, జరుగుతున్న అవినీతి అక్రమాలను త్వరలో వివరాలతో సహా వెల్లడిస్తామని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి తెలియజేశారు. శుక్రవారం టీఎస్ఎండీసీ పీఓ కార్యాలయం ఏటూరు నాగారంలో అయ్యవారిపేట-2, రాంపురం, ధర్మారం ఇసుక ర్యాంపులలో జరిగిన అక్రమాలపై ఆర్టిఏ పిటిషన్ అందజేశారు. మండలం లోని ఇసుక క్వారీలను ప్రారంభం నుండి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక కాంట్రాక్టర్లు, టీఎస్ఎండీసీ అధికారులు ఇష్టారాజ్యంగా నిబంధనలకు నీళ్ల వదిలి, ఇసుక దోపిడీ ప్రారంభించారని అన్నారు. ఆదివాసి పేదలు, గిరిజన పేదలకు గానీ ఈ ర్యాంపుల వల్ల లబ్ధి పొందింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 3 ఇసుక రీచ్ లలో సుమారు 12 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక డంపింగ్ ద్వారా మండలంలోని సుమారు పదివేల మంది పేదలకు ఉపాధి కల్పించవచ్చని అన్నారు. అటువంటి చర్యలు టీఎస్ఎండిసి అధికారులు, రేసింగ్ కాంట్రాక్టర్లు గానీ చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నుండి ఇసుక లోడింగ్ పేద ప్రజలకు అవకాశం కల్పించి ఉంటే పేద ప్రజలతో పాటు ట్రాక్టర్ ఓనర్లు కూడా ఆర్థికంగా తోడ్పాటు లభించేదని అన్నారు. ఇసుక రీచ్‌లలో పేదలకు ప్రత్యక్ష పనులు కల్పించాకుండా చేసిన టీఎస్ఎండీసీ అధికారులను ఇసుక కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.



వెంకటమ్మ సేవలు అభినందనీయం

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ -భూపాలపల్లి

సీనియర్, జూనియర్ వ్య త్యాసం లేకుండా అందరు స మన్వయంతో విధులు నిర్వహి స్తున్నారని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి సమావేశపు హాలులో వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారి వెంకటమ్మ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా హాజరై మాట్లాడారు. సేవా భావంతో వెంకటమ్మ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని అన్నారు. 38 సంవత్సరాలు వైద్య శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించారని అభినం దించారు. ఆమెకు రావాల్సిన అన్ని బెనిఫిట్స్ సకా లంలో అందించేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ మధుసూదన్‌కు సూచించారు. గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శామ్యూల్, వైస్ ప్రెసిడెంట్ అవినాష్, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



జెడ్పీ డీప్యూటీ సీఈఓ రమాదేవి సేవలు ప్రశంసనీయం

జిల్లా కలెక్టర్ ఇలలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

36 సంవత్సరాలుగా జెడ్పీ డిప్యూటీ సీఈఓ రమాదేవి ప్రజలకు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివద్ధి అధికారుల సంఘం నిర్వహించిన మాచర్ల రమాదేవి, ఉప ముఖ్య నిర్వహణాధికారి, జిల్లా పరిషత్ పదవీ విరమణ కార్యక్రమం జరగింది. ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. వరదల సమయంలో అద్భుతమైన సేవలు అందించారని, ముంపు ప్రాంతాలలో అనేక మంది ప్రజలకు రోగాలు రాకుండా నియం త్రించారని అన్నారు. అనేక ఒత్తిడులను తట్టుకొని అనేక ప్రభుత్వ కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేశారని అన్నారు. పదవి విరమణ పొందిన తరువాత జీవితంలో ఏర్పర్చుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. అనంతరం రమాదేవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, ఎంపీడీఓ రామకృష్ణ, రమాదేవి కుటుంబ సభ్యులు, తదిత రులు పాల్గొన్నారు.



పొరపాట్లు లేకుండా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

జూన్ 4న మహబూబాబాద్‌లో జరగనున్న పార్లమెంటు ఓట్ల లెక్కింపులో ఎలాంటి పొరపాట్లు లేకుండా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని, ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో అదనపు రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రాతో కలిసి కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది 4న సమయ పాలన పాటిస్తూ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, సిబ్బందికి సంబంధించిన సిట్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్టు చెప్పారు. సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్, కంట్రోల్ యూనిట్లలోని ఓట్ల కౌంటింగ్, వివిపాట్ స్లిప్పులు కౌంటింగ్ విధి విధానాలను అదనపు రిటర్నింగ్ అధికారి చిత్రా మిశ్రా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ, అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, తహసీల్దార్లు విజయభాస్కర్, రవీందర్, ఎలెక్షన్ సెల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భౌతిక శాస్త్రం పట్ల వివక్షతగదు

ఎఫ్‌పిఎస్‌టీ జిల్లా అధ్యక్షుడు బిల్ల రఘునాథ్ రెడ్డి

నవతెలంగాణ-గణపురం

6,7 తరగతులకు గణితం బోధించాల్సిందిగా భౌతిక శాస్త్రా ఉపాధ్యాయులను ఆదేశిస్తూ వచ్చిన మెమో సరైంది కాదని ఎఫ్‌పిఎస్‌టి జిల్లా అధ్యక్షుడు జిల్లా రఘునాథరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నత విద్యలో ఎంతో ముఖ్యమైన భౌతిక శాస్త్రాన్ని ప్రభుత్వం తేలికగా తీసుకొని 50 మార్కులకు కుదించి నాలుగు పీరియడ్లతో సరిపెడుతూ, గణిత శాస్త్రం బోధించాలని ఆదేశించడం సరైంది కాదన్నారు. దీని వలన విద్యార్థులకు అరకోరగా భౌతిక శాస్త్రం నేర్పడం అవుతుందని అన్నారు. భౌతిక రసాయన శాస్త్రాలకు వంద మార్కులకు పెంచాలన్నారు. బయాలజీ బౌతిక రసాయన శాస్త్రానికి విడివిడిగా పరీక్షలు నిర్వహించాలన్నారు. 6 ,7 తరగతిలో భౌతిక శాస్త్రానికి సంబంధించిన విషయాలను భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు బోధించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గణితం బోధించలేమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజబాబు ,సైన్స్ ఆఫీసర్ స్వామి, సుబాకర్, మధు గోన శీను, రవీందర్, కవిత, పద్మజ రాజు నాయక్, మహేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



108 వాహనదారుల

కమీషన్ల దందా ?

ప్రయివేట్ ఆస్పత్రులతో ములాఖత్ ?

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి జిల్లాలో 108 వాహనదారులు కమీషన్ల దందా కొనసాగిస్తున్నట్టు సమాచారం. కాసులకు కక్కుర్తి పడి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిస్థితి నెల కొంది. పేదోడు ఉన్నోడు ఎవరిని చూడకుండా ప్రయివేట్ ఆస్పత్రుల్లో జాయిన్ చేసి సీసీల రూపంలో డబ్బులు తీసుకుంటున్న సంఘటన జిల్లాలో కొనసాగడం గమనార్హం.

భూపాలపల్లి జిల్లాలో దాదాపు 8 నుండి 10వరకు 108 వాహనాలు ఉన్నాయి. ఈ వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరిగినా, గర్భిణులు, ఫిట్స్, జ్వరం, కడుపునొప్పి తదితర రోగులకు ఏ ఆపతి వచ్చినా 108 వాహనానికి కాల్ చేస్తారు. దీనిన ఆసరా చేసుకున్న సిబ్బంది ఆ రోగులను కమీషన్లు ఇచ్చే ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బంది రోగిని తీసుకు వెళ్ళగానే వారి కుటుంబ సభ్యులతో డబ్బులు మాట్లాడుకొని ట్రీట్మెంట్ చేయించుకుంటున్నారు. ఈ క్రమంలో పేషెంట్లకు రూ.50 వేల నుండి రూ.లక్షల వరకు బిల్లులు వేసి అందులో నుండి 30శాతం పర్సెంట్ 108 వాహన దారులకు అందిస్తున్నారు. ఇది ఆసరా చేసుకున్న 108 వాహనదారుడు పోటీపడి రోగులను ప్రవేట్ ఆస్పత్రులకు తరలిస్తున్నారు. ఈ తతంగం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతుంది. ప్రవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ తెచ్చుకున్న ఆసుపత్రులు అంబులెన్స్ వారి నెంబర్లు ఉంచుకొని ఏది జరిగినా తమ ఆసుపత్రికి తీసుకురావాలని ఫోన్ల ద్వారా సమాచారాన్ని అందిస్తారు రోగులను తీసుకు వెళ్ళగానే కేసులను అడ్మిట్ చేసుకొని ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు చెల్లిస్తున్నారు. ఆరోగ్యశ్రీలో ఆపరేషన్లు అయితే ఐదువేల రూపాయలు చెల్లిస్తున్నారు.

108 వాహనదారులు రోగులు ఫోన్ చేస్తే రోగుల వద్దకు వెళ్లి వాళ్లను అంబులెన్స్ లో ఎక్కించుకొని ప్రభుత్వ ఆస్పత్రిలో అడ్మిట్ చేయాల్సి ఉంటుంది. కానీ నిబంధనలను తుంగలో తొక్కి రోగులను కమిషన్లు ఇచ్చే ఆసుపత్రులకు తీసుకువెళ్లి రోగుల జేబులకు చిల్లులు పడే విధంగా చేస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. 108 వాహనదారులు రోగులు వారి అటెండర్ లతో వాహనంలోని ఈ ఆసుపత్రికి తీసుకువెళ్తే మీరు త్వరగా కోలుకుంటారని మాయమాటలు చెపుతూ కమిషన్లు ఇచ్చే ఆసుపత్రికి తీసుకెళ్లడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కమిషన్ల దందాను ఆపాలని, రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు

భానుడి భగభగ

భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు

40 నుంచి 44 డిగ్రీల మేర నమోదు

ప్రభావం చూపుతున్న రోహిణి కార్తె

నవతెలంగాణ-మల్హర్‌రావు

కొద్ది రోజులుగా తగ్గిన ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయి.గురు,శుక్ర వారాల్లో భానుడి ప్రతాపంతో ఎండ తీవ్రత 40 నుంచి 43 డిగ్రీల మధ్య మండలంలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది మే ఆరంబానికి ముందే ఎండ తీవ్రత గరిష్ట స్థాయికి చేరింది. మే 1న గరిష్టంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైయ్యాయి.మే మొదటి వారం నుంచి వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఉపరితల ఆవర్తనం,ద్రోణి కారణంగా అకాల వర్షాలు కురిశాయి. దీంతో వాతావరణం చల్లబడింది. అకాల వర్షాలకు రైతులు పంటల సాగుకు దుక్కులు కూడా చేసుకుంటున్నారు.మరో వర్షం కురిస్తే విత్తనాలు వేసేందుకు సమాయత్తం అవుతున్నారు.45 డిగ్రీల మేర నమోదైన ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా 37 డిగ్రీలకు పడిపోయాయి. దీంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు. మే 25న రోహిణీ కార్తె రోజున వాతావరణం పూర్తిగా చల్లబడినప్పటికి ఆతరువాత ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. రోహిణీ కార్తె తన ప్రభావం చూపిస్తోంది. జూన్ 7 వరకు ఈ రోహిణి కార్తె కొనసాగుతోంది.కాగా నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలో రాష్టానికి వచ్చే అవకాశం ఉన్నట్లుగా వాతావరణ శాఖ చెబుతోంది. రుతు పవనాలు వస్తే వాతావరణంలో మార్పులు చోటుచేసుకునే అవకాశాలున్నాయి. రెండుమూడు రోజుల పాటు గరిష్ట



ఉష్ణోగ్రతలు నమోదువుతావని వాతావరణ శాఖ ముందుగానే ప్రకటించింది. మే 27 నుంచి ఎండ తీవ్రత ఉండగా 29 నుంచి పెరిగింది. ఉష్ణోగ్రతలతోపాటు వడగాడ్పులు వీస్తున్నాయి. దీనికి తోడుగా ఉక్కపోతలు పెరిగి ప్రజలు సతమతవుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా పగటి వేళల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. ఉదయం 8గంటల నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఇక పగటి పూట రహదారులు కర్ఫ్యూను తలపిస్తున్నాయి. సాయంత్రం 6 దాటిన వేడిమి తగ్గడం లేదు. జూన్ 7వరకు ఉష్ణోగ్రతలు ఎక్కువ నమోదయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

తొలితరం ఉద్యమకారులకు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సంబరాలను పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహాదేవపూర్ శాఖ వారు 1969 లో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన తొలితరం ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. తొలి ఉద్యమకాలంలో పోరాటం చేసిన ఉద్యమకారుల దంపతులకు పట్టు వస్త్రాలు, తోపాటు సాంప్రదాయకంగా సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించడం పలువురిని ఆకర్షించింది. సన్మానం పొందిన వారిలోకాళేశ్వరం దేవ స్థానం మాజీ చైర్మన్ ఎనమండ్ర వామన్‌రావు దంపతులు, ప్రముఖ కవి తోపుచర్ల రంగారావు, ఎండి రహీముద్దీన్, ఆరుట్ల వెంకటేశ్వర చార్య, పన్నాల కిషన్ రావు, ఎండి షంషీర్ బేగ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి గయాస్ ఖాన్, మేసినేని కేశవరావు, తన్నీరు అంకమ్మ, ఎండి బషీర్ ఖాన్, ఆర్యవైశ్య సంఘం నిత్యానదాన సత్రం ప్రధాన కార్యదర్శి చిటికేసి కిషన్ దంపతులకు మలితరం ఉద్యమ నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహాదేవపూర్



శాఖ అధ్యక్షులు సట్ల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఎండి అయుబుద్దీన్, ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, ఎండీ ఇర్షాద్ అహ్మద్, ఆన్కారి ప్రభాకర్, జాడి గట్టయ్య, జనగామ పోశం, పోత రమేష్, నల్లభాగ ధర్మయ్య, పిడుగు సమ్మయ్య, ఎండి ముజాహిద్ ఖాన్, కేదారి ప్రవీణ్ కుమార్, బుద్ధ మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సట్ల సత్యనారాయణ మాట్లాడుతూ తొలితరం ఉద్యమకారులు వేసిన బీజం ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర సిద్ధించిందని వారిని సన్మానించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కాగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులకు సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు.

జూన్ 1 నుండి హాల్‌టికెట్స్...

నవతెలంగాణ-భూపాలపల్లి

జూన్ 9వ తేదీన నిర్వహించనున్న గ్రూప్- 1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు జూన్ 1వ తేది నుండి టిజిపిఎస్సి వెబ్సైట్ నుండి హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. కమిషన్ వెబ్‌సైట్ https://www.tspsc.gov.in లో హాల్ టికెట్స్ అందుబాటులో ఉంచామని అన్నారు. అభ్యర్థులకు జూన్ 9వ తేదీ ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తారన్నారు. ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయం 10 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళడానికి అవకాశం లేదని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష కేంద్రంలో ఇన్విజిలేటర్స్ అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసు కోవడం ప్రారంభమవుతుందని అన్నారు. ఎవరైనా అభ్యర్థి తన బయోమెట్రిక్ హాజరు ఇవ్వకపోతే అతని, ఆమె ఓ ఎంఆర్ జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదని స్పష్టం చేశారు. మాల్ ప్రాక్టీసుకు పాల్పడితే వారి పరీక్ష రద్దు చేయబడుతుందని తెలిపారు.

కాకతీయ కళా తోరణం యధావిధిగా ఉంచాలి

తెలంగాణ సామాజిక రచయితల సంఘం

నవతెలంగాణ-గణపురం

ఓరుగల్లు కాకతీయ కళాతోరణం కాకతీయుల సుపరిపాలనకు ఓరుగల్లుకీర్తిని చాటే చిహ్నాం అని అలాంటి ఎంతో చారిత్రక గుర్తింపు ఉన్న ఈ కాకతీయ కళా తోరణాన్ని తెలంగాణ రాష్ట్ర రాజ ముద్ర నుండి తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మరో మారు పునరాలోచించి కాకతీయ కళా తోరణాన్ని యధావిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. కాకతీయ కళా తోరణాన్ని తొలగించి ఉమ్మడి వరంగల్ ఔన్నత్యం ను కించ పరిచే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అప్పటి ప్రభుత్వం రాజముద్రను రూపొందించి ఆ చిహ్నాంలో చార్మినార్ తో పాటు కాకతీయ కళాతోరణాన్ని చేర్చిందని కాకతీయులు పరిపాలించిన కాలంలో నిర్మించిన ఈ కళాతోరణం కాకతీయుల సుపరిపాలనకు గుర్తుగా భావిస్తుంటారని అన్నారు. పదేళ్లుగా ఇదే రాష్ట్ర చిహ్నంగా కొనసాగినదని అన్నారు. అయితే గత డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం కొన్ని మార్పులు చేర్పులు చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా ఈ కళా తోరణం తొలగింపు చేస్తామని కథనాలు వస్తున్నాయని అన్నారు.దీనిని ప్రతీ ఓరుగల్లు బిడ్డ వ్యతిరేకించాలని సతీష్ రెడ్డి కోరారు. ఈ మేరకు సీఎంఓ కార్యాలయంకు మెయిల్ కూడా పెట్టడం జరిగిందని అన్నారు.

బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-మహదేవపూర్



ఐటీ మంత్రి జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు హాజరై విన్నర్‌కి రన్నర్ టీంలకు బహుమతులు అందజేశారు. కాళేశ్వరం గ్రామంలో వారం రోజుల నుండి కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వ హించడం జరిగింది. ఈ టోర్నమెంట్ కి మొదటి బహుమతి 10,116 రూపాయలు మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ అందజేయడం జరిగిందిజ రెండవ బహుమతి 5116 రూపాయలు కాకిరాల పవన్ శర్మ అందజేశారు. సీనియర్ నాయ కులు హైదర్, యూత్ అద్యక్షులు నిట్టూరి నగేష్ బహుమతులు అందజేశారు ఈ టోర్నమెంట్ మేనేజ్మెంట్ చేసిన ఇనుముల సడువలి మంగాయి శ్రీనివాస్ ఇనుముల రాకేష్ దన్యవాదాలు తెలిపారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

శనివారం | జూన్ 01, 2024 | www.navatelangana.com

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి వారి న్యాయమైన ఎమ్మెల్యే కోసం పోరాడాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. న్యాయ శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో సభను ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య మాట్లాడుతూ కార్మికుల డిమాండ్ల కోసం పోరాడుతూ దిక్సూచిగా ఉండాలన్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. కార్మికుల పిల్లల కోసం ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇప్పించడం జరిగిందన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు త్రి చక్ర సొసైటీ అధ్యక్షుడు ఇసంపల్లి సంజీవ్, రాంబాబు, డాక్టర్ పుల్ల శ్రీనివాస్, రవి,ఎంజాల మల్లేశం, రవీందర్ రెడ్డి, ఖాటా పూర్ రాజు, ఇస్మాయిల్,సతీష్ రెడ్డి, శంకర్ రెడ్డి, సర్వర్,ప్రణయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

పాఠశాలల్లో కొరవడిన అధికారుల పర్యవేక్షణ

- తాగు నీటి సౌకర్యాలు లేక ఇబ్బందులు



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలో జిల్లా హైస్కూల్స్ 5, ప్రైమరీ స్కూల్ 17 , అప్పర్ ప్రైమరీ స్కూలు 3 ఉన్నాయి. వాటిలో హెచ్ఎంలు 24 , టీచర్స్ 84, ఇద్దరు స్కూల్ కాంప్లెక్స్ ఇన్చార్జులు ఉన్నారు. విద్యార్థులు 834, ఉన్నారు. పాఠశాలలు క్షేత్ర స్థాయిలో పరివేక్షణ కై ఒక విద్యా అధికారి, ఇద్దరు సీఆర్ పి లు ఉన్నారు. ఇంతా వ్యవస్థ ఉన్నా. ఆయా గ్రామాల్లోని పాఠశాలల పనితీరు పై క్షేత్ర స్థాయిలో పరివేక్షణ కరువై పిల్లలు చదువులో చాలా వెనుక బడుతున్నారని ప్రజలు అంటున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలో నిబంధన మేరకు సిలబస్ బోధన అందుతుందా..? టీచర్లు సకాలంలో హాజరవుతున్నారా..? స్కూల్లో మౌలిక వసతులు ఉన్నాయా..!? మధ్యాహ్నం భోజనం అందుతుందా..? ఇలా ప్రతి నెల మండల విద్యాధికారి పాఠశాలల పనితీరుపై పర్యవేక్షణ చేసి పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయాల్సి ఉంటుంది. అలాగే ఆయా స్కూల్లోని సమస్యలను లోపాలను ఉన్నవి గుర్తించి అధికారులకు నివేదిక రూపంలో అందించాల్సి ఉంటుంది. కానీ ఆత్మకూరు మండలం మండల వైద్యాధికారి, స్కూల్ కాంప్లెక్స్ ఇన్చార్జులు, సీఆర్ పి లు పర్యవేక్షణ చెయ్యక పోవడంతో మండలంలోని విద్యా వ్యవస్థ కుంటుపడుతుంది అని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ కరువై మండలంలో ఉన్న పాఠశాలల్లో ఉప ఉపాధ్యాయుల ఇష్టారాజ్యంగా మారి నిబంధనలకు తూట్లు పొడుస్తూ విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరంలో నైనా మండల విద్యాధికారి మండలంలో ఉన్న అన్ని పాఠశాలల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ.. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలు నియమాలు పాటించేలా తగిన చర్యలు తీసుకుంటూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని విద్యార్థులకు భవిష్యత్తు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సురక్షిత తాగునీటి సౌకర్యం లేని స్కూల్లే అధికం

మండలంలోని అత్యధిక స్కూల్లో పిల్లలకు రక్షిత మంచినీటి సౌకర్యం లేకపోవడం శోచనీయం. పాఠశాలలో విద్యార్థులకు విద్య, భోజన వసతి, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం తెలుపుతుంది. అధికారులు మాత్రం విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కల్పించడం లో విఫలం అయ్యారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు సురక్షిత త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఆత్మకూరు మండల విద్యా వ్యవస్థ పై జిల్లా ఉన్నత అధికారులు దృష్టి సారించి రానున్న 2004-25 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

హనుమాన్ భక్తులకు ఇరుముడిధారణ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని పోచమ్మవీధిలోని హనుమాన్ మందిరంలో శుక్రవారం హనుమాన్ స్వాములకు శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి ఇరుముడి ధారణ చేశారు. ముందుగా హనుమాన్ స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు చేశారు. 53 మంది హనుమాన్ స్వాములకు అర్చకులు కృష్ణమాచారి ఇరుముడి ధారణ చేశారు. గ్రామ దేవతలైన పోచమ్మ, బొడ్రాయి దేవతలకు హనుమాన్ భక్తులు మొక్కులు చెల్లించుకుని భద్రాచలం, కొండగట్టు, మల్లక్కపేట లోని హనుమాన్ మందిరాలలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాల విరమణ కోసం వాహనాలలో తరలి వెళ్లారు. వీరిలో హనుమాన్ భక్తులు గిద్దమారి సురేష్, అబ్బు భాస్కర్ రెడ్డి, మేకల రవి, చింతల రవిపాల్, పాడి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు







నవతెలంగాణ-సుబేదారి

రైతులకు నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హనుమకొండ తహసీల్దార్ విజయ్కుమార్ అన్నారు. శుక్రవారం హనుమకొండలో మండల టాస్క్ఫోర్స్ టీం తహశీల్దార్ విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏఓ శ్రీలత, పోలీస్శాఖ ఎస్ఐ సతీష్ ఇతర అధికారులు, విత్తన వ్యాపారుల షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని వ్యాపారులను ఆదేశించారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణకు ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ విస్తత తనిఖీలను నిర్వహిస్తుందని అన్నారు. నాణ్యమైన విత్తనాలను నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు. రైతులకు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలను నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయించినా చర్యలు ఉంటాయన్నారు. రైతులు కూడా నకిలీ విత్తనాలు కొని మోసపోకుండా తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. తెల్లగుడ్డ సంచుల్లో ప్యాకింగ్ చేయబడిన విత్తనాలు, లైసెన్సు పొందిన ఒరిజినల్ విత్తన ప్యాకెట్లను కొనుగోలు చేయాలని, ప్యాకింగ్ లేకుండా అమ్మే విత్తనాలు, అనుమతులు లేని మోసపూరిత వ్యక్తులు రాత్రికి రాత్రే విత్తనాలను చేరవేస్తూ విక్రయించడం, విడిగా ప్యాకింగ్ లేకుండా విత్తనాలను విక్రయించే వా రి పట్ల రైతులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా పంటల సీజన్ కావడంతో పత్తి, మిరప లోనే నకిలీ విత్తనాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ కుమార్, ఏఓ శ్రీలత, ఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి

ధర్మసాగర్ : మండలంలోని రైతులకు విత్తనాలు అందుబాటులో విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ సదానందం అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మన గ్రోమోర్,ఇతర విత్తనాల విక్రయ కేంద్రాలను మండల పరిధిలోని మూడు శాఖల విభాగాల్లోని అధికారులు మూకుమ్మడిగా టాస్క్ ఫోర్స్ టీం ఏర్పడి మండల పరిధిలోని సీడ్స్ మరియు విత్తనాల షాపులను తనిఖీలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ సదానందం మాట్లాడుతూ విత్తనాలను కల్తీ లేకుండా రైతులకు అందించాలన్నారు. వీడి లూజు విత్తనాలను రైతులకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని షాప్ యజమానులకు సూచించారు. అనంతరం ఏవో పద్మ మాట్లాడుతూ విత్తనాలను ఎమ్మార్పీ రేటును అధికమించి అమ్మరాదని, విత్తనాల వివరాలను ఎప్పటికప్పుడు షాపు ముందు బ్లాక్ బోర్డ్ పై నమోదు చేయాలని అన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదులను తప్పకుండా ఇవ్వాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలను రైతుల పేరు మీద నమోదు చేయాలని సూచించారు. కాలం చెల్లిన విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏ షాపు విక్రయించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



స్థానిక సీఐ మహేందర్ మాట్లాడుతూ రైతుకు నష్టం వాటిల్లే ఎలాంటి విత్తనాలను అమ్మిన కఠిన చర్యలు తీసుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ తాసిల్దార్ వ్యవసాయ శాఖల అధికారు అధికారులు మండలంలోని ఆయా షాపులను టాస్క్ ఫోర్స్ టీం గా తనిఖీలు నిర్వహించారు.


ఎల్కతుర్తి : కల్తీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గోదరి రాజుకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఫర్టీలైజర్ షాపులను తాసిల్దార్ జగత్ సింగ్, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ లతో కలిసి ఫర్టిలైజర్ షాపులను పరిశీలించారు. స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విత్తన బస్తాకు లాట్ నెంబర్, సీరియల్ నెంబర్ ఉండాలని సూచించారు. లాభాల కోసపడి రైతులను మోసం చేయకూడదని వ్యాపారులకు సూచించారు.

ఎన్జీవోస్ కాలనీ : హనుమకొండ పట్టణ కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను సుబేదారి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి వ్యవసాయ అధికారులతో కలిసి శుక్రవారం రోజున తనిఖీలు నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మందుబాబులకు అడ్డాగామారిన రైతుబజార్ మార్కెట్

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రం లోని బురగోపాల కృష్ణ రైతు బజార్ మార్కెట్ గత సంవత్సరం పూర్తి అయినా రైతు బజార్ మార్కెట్ ను 30 జనవరి 2024 రోజున పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఓపెనింగ్ చేశారు. నాలుగు నెలలు అయినా కూడా ఇంతవరకు మార్కెట్ వైపు న సూచిన నాధుడు లేదని గ్రామస్తులు వాపోతున్నారు.



మార్కెట్ యార్డ్ కాలిగా ఉన్నందున మందుబాబులకు రాత్రివేళల్లో అడ్డాగా మారిందని గ్రామ ప్రజలు ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు పట్టించుకోని మార్కెట్ నడిచేలా చూడాలని ప్రజలు వ్యాపారులు పరకాల ఎమ్మెల్యే ను కోరుతున్నారు.

విరబూసిన సియర్స్ జామకారు పుష్పం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన వన ప్రేమికుడు కోమినేని రఘు ఇంటి ఆవరణలో ఉన్న క్యాక్టస్ జాతికి చెందిన సియర్స్ జామకారు, సాధారణంగా పిలిచే మండకారు మొక్క శనివారం పుష్పాలను విరబూసింది. 17 ఏళ్ల నుండి ఈ మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. ఈ మొక్క కాటింగబయోం లో సహజంగా సంభవించే స్థానిక బ్రెజిలియన్ కాక్టస్, మూత్ర ఇన్ఫెక్షన్, మూత్రపిండాల వాపు, రుమాటిజం చికిత్సలో ఉపయోగించే ఆహారం ఔషధ ఉత్పత్తుల మూలంగా ఈ పేరు వర్ధించబడిందని రఘు తెలిపారు. ఈ పుష్పాలను గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సందర్శించి వీక్షించారు.

స్వేరోస్ నేతలు స్థాయి మరచి మాట్లాడవద్దు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వేరోస్ నాయకులు స్థాయి మరచి మాట్లాడవద్దని నోరు అదుపులో ఉంచుకోవాలని కాంగ్రెస్పార్టీ జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గుగులోతు రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం హన్మకొండలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.